https://prajapratibha.com

RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 221 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 15

ఆంధ్రప్రదేశ్ Published from Andhra Pradesh & Telangana శనివారం, ఏప్రిల్ 18, 2026

## మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం

ఉత్తర దక్షిణ పేరుతో విభజన సరికాదు

లోక్‌సభలో చర్చకు సమాధానం ఇచ్చిన అమిత్ షా

02



# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

## 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు దక్కని ఆమోదం

### అనుకూలంగా 278.. వ్యతిరేకంగా 211 ఓట్లు

### రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు

### ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండి కూటమి

### ప్రధాని మోడీ పిలుపు నిష్ఫలం

**న్యూఢిల్లీ, ఏప్రిల్17(ప్రజా ప్రతిభ):** మహిళా రిజర్వేషన్‌కు సంబం ధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మూడొంతుల మెజార్టీని సాధించలేకపోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవసరమైన మిగతా 2లో..



## దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

డీలిమిటేషన్ ప్రక్రియపై శశిథరూర్



**న్యూఢిల్లీ, ఏప్రిల్17 (ప్రజా ప్రతిభ):** పార్లమెంట్‌లో లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చ తీవ్రరూపం దాల్చింది. జనాభా ఆధారంగా సీట్ల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ పక్రియకు సంబంధించి చొరవ తీసుకుంటోంది. అయితే డీలిమిటేషన్ బిల్లును ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. శుక్రవారం రెండో రోజు కూడా డీలిమిటేషన్ బిల్లుపై చర్చ కొనసాగింది. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ మిగతా 2లో..

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా అనిల్ చంద్ర పునేఠా

నియామకానికి గవర్నర్ ఆమోద ముద్ర



**అమరావతి, ఏప్రిల్17 (ప్రజా ప్రతిభ):** రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనిల్ చంద్ర పునేఠా నియామకానికి ఆమోదం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోద ముద్ర వేశారు. అనిల్ చంద్ర పునేఠాను మిగతా 2లో..

## రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా మరోమారు హరివంశ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్17 (ప్రజా ప్రతిభ):** రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ ఎన్నికయ్యారు. ప్రతిపక్ష అభ్యర్థులు ఎవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఆయన ఉపసభాపతి బాధ్యతలు చేపట్టడం ఇది మూడోసారి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ డిప్యూటీ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన అనుభవం రాజ్యసభకు ఎంతో అవసరమని అన్నారు. ఆయన అందరినీ కలుపుకుని వెళ్లాలని ఆశిస్తున్నట్లు మిగతా 2లో..

## బాధ్యతారహితంగా రాహుల్ ప్రసంగం

వైద్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ ఆగ్రహం



**విజయవాడ, ఏప్రిల్17 (ప్రజా ప్రతిభ):** నారీ శక్తీ వందనం బిల్లుపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అత్యంత బాధ్యతారహితంగా మాట్లాడారని ఏపీ వైద్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారిత బిల్లుపై, మహిళల అభివృద్ధి గురించి మాట్లాడమంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అవహేళనగా మాట్లాడారని ధ్వజమెత్తారు. ఒక దేశ ప్రధానిని మిగతా 2లో..

## రాష్ట్రంలో ఎక్సైజ్ పాలసీలో మార్పులు

ప్రజలకు నాణ్యమైన మద్యం సరఫరా

### జగన్ హయాంలో కల్తీ మద్యానికి 30వేల మంది మృతి

### ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి



**గుంటూరు, ఏప్రిల్17 (ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం నియంత్రణ, నాణ్యత విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో నాసిరకం మద్యం సేవించి అనేక మంది అనారోగ్యానికి గురయ్యారని, దాదాపు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని మిగతా 2లో..

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

లోయలో పడ్డ వ్యాన్

పదిమంది దుర్మరణం



**చెన్నై, ఏప్రిల్17 (ప్రజా ప్రతిభ):** తమిళనాడులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాన్ లోయలో పడ్డ ఘటనలో 10 మంది చనిపోగా.. మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. కోయంబత్తూరు జిల్లాలోని వాల్పరై ఘాట్ రోడ్డులో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం కొండ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఓ వ్యాన్ అదుపుతప్పింది. వేగంగా వెళ్లి లోయలో పడిపోయింది. పైనుంచి కిందపడ్డంతో వ్యాన్ నుజ్జునుజ్జయింది. వ్యానులో ఉన్న పది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది మిగతా 2లో..

## తల్లిని, చెల్లిని గెంటేసిన వ్యక్తి మహిళా పక్షపాతి అవుతారా..?

జగన్‌పై గౌతు శిరీష ఫైర్

### మహిళా రిజర్వేషన్ బిల్లుపై వైసీపీ నేతల విమర్శలు హాస్యాస్పదమన్న గౌతు శిరీష

### ఆస్తి కోసం తల్లిని, చెల్లిని బయటకు గెంటేసిన జగన్ మహిళా పక్షపాతి కాదని విమర్శలు

### వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని జగన్ ప్రభుత్వం కాపాడిందని ఆరోపణ

### అమరావతి మహిళలను వేధించిన చరిత్ర వైసీపీది అంటూ ఆగ్రహం



**అమరావతి, ఏప్రిల్17 (ప్రజా ప్రతిభ):** వైసీపీ నేతలు ఇప్పటివరకు విలన్లు అనుకుంటే, ఇప్పుడు వారు చేస్తున్న విమర్శలతో ఉత్త జోకర్లుగా నిరూపించుకుంటున్నారని టీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీష వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతుంటే, ఏపీలోని వైసీపీ నేతలు మాత్రం విషం చిమ్ముతున్నారని ఆమె మండిపడ్డారు. తల్లిని, చెల్లిని గెంటేసిన వ్యక్తి మహిళా పక్షపాతి అవుతారా? అంటూ జగన్ పై ధ్వజమెత్తారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, జగన్ పాలనలో మహిళలపై అనేక అకృత్యాలు జరిగాయంటూ నిప్పులు చెరిగారు. “మాజీ మంత్రి విడుదల రజిని గారు టీడీపీ వస్తే అకృత్యాలు జరుగుతాయని అబద్ధాలు మాట్లాడుతున్నారు. ఒక్కసారి గూగుల్ ఓపెన్ చేసి 2023 ఎన్సీఆర్‌బీ నివేదిక చూడండి. జగన్ రెడ్డి మిగతా 2లో..

## ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

హోర్ముజ్ జలసంధి తెరిచి ఉంటుందని ప్రకటన

### ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు



**టెహ్రాన్, ఏప్రిల్17 (ప్రజా ప్రతిభ):** ప్రపంచానికి ఇరాన్ శుభవార్త అందించింది. హోర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటించింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు మిగతా 2లో..

## 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

లేదా కొత్తగా మహిళా బిల్లును తీసుకుని రండి

### ప్రస్తుత బిల్లు మహిళా సాధికరత కోసం పెట్టింది కాదు

### ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం

### బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య


### చర్చలో మోడీ ఓ మెజీషియన్ అంటూ రాహుల్ తీవ్రంగా విమర్శలు

### రాహుల్ తీరుపై మండిపడ్డ స్పీకర్ బిర్లా.. కేంద్ర మంత్రులు

02



## రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వం




బ్రిటన్ పౌరసత్వం కలిగి ఉన్నట్లు ఆరోపణలు

### విచారణకు ఆదేశించిన అలహాబాద్ హైకోర్టు

**న్యూఢిల్లీ, ఏప్రిల్17 (ప్రజా ప్రతిభ):** ద్వంద్వ పౌరసత్వం ఆరోపణలకు సంబంధించి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై విచారణ జరపాలని అక్కడి లఖ్‌నవూ బెంచ్ ఉత్తర్వులిచ్చింది. ఈ కేసు దర్యాప్తును ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని లేదంటే.. ఒక కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని పేర్కొంది. రాహుల్ గాంధీ పౌరసత్వం అంశంపై కొన్నేళ్లుగా వివాదం నలుగుతూనే ఉంది. రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని, భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలంటూ మిగతా 2లో..

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక



# 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

**లేదా కొత్తగా మహిళా బిల్లును తీసుకుని రండి**

**ప్రస్తుత బిల్లు మహిళా సాధికరత కోసం పెట్టింది కాదు**

**ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం**

**బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య**

**చర్చలో మోడీ ఓ మెజీషియన్ అంటూ రాహుల్ తీవ్రంగా విమర్శలు**

**రాహుల్ తీరుపై మండిపడ్డ స్పీకర్ బిర్లా..కేంద్రమంత్రులు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్17 (ప్రజా ప్రతిభ):** ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని, విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని రాహుల్ గాంధీ అన్నారు.

న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానిం చడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో కులగణన డిమాండ్‌ను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి కూడా తెలుసు. వాళ్లంత తెలివతక్కువ వాళ్లు కాదు. ఈ బిల్లును విపక్షంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తారని వాళ్లకు తెలుసు. అయినా ప్రధాని రెండు సందేశాలు పంపాలనుకున్నారు. ఇందులో మొదటిది.. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను ఆయన మార్చాలను కున్నారు. రెండవది.. తాను మహిళా పక్షపాతినని మరోసారి చాటిచెప్పాలని అనుకున్నారు. బాలాకోట్ మెజిషియన్, డీమోనిటైజేషన్ మెజియన్, సిందూర్ మెజిషియన్ అక్షస్మాత్తుగా పట్టుబడ్డారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు.ప్రధానమంత్రిని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి

కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానిపై అభ్యంతరకరమైన భాష వాడటాన్ని తప్పుపట్టారు. బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ ప్రస్తావనతో దేశాన్ని, మిలటరీని అవమానపరుస్తున్నారని అన్నారు. దేశ ప్రధానమంత్రి గురించి విపక్ష నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, ఆ వ్యాఖ్యాలను రికార్డులను నుంచి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. అందుకు స్పీకర్ అంగీకరించారు.

## దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీ శశిథరూర్ అన్నారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతున్నారని, వారి మాటలకు విరుద్ధంగా డీలిమిటేషన్ బిల్లు రూపొందించారని ఆయన విమర్శించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా మరింత నష్టపోతాయని శశిథరూర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం మంచిదేనని, అయితే దీని అమలకు 2011 జనాభా లెక్కలకు, నియోజకవర్గాల పునర్విభజన పక్రియకు ముడిపెట్టడారని ఆయన విమర్శించారు. ఒకేసారి 816 మంది సభ్యులకు సీట్లు పెంచడం ఆషామాషీ కాదన్నారు. దీంతో ఎన్నో సమస్యలు వస్తాయని హెచ్చరించారు. మరోవైపు లోక్ సభలో ఈ మూడు బిల్లుల ఓటింగ్ ఉత్కంఠ రేపుతోంది. సాయంత్రం 4 గంటలకు స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ చేపట్టనున్నారు. విపక్షాల్లోని పలు పార్టీలతో ఎన్డీయే నేతలు మంతనాలు చేస్తున్నారు. మరోవైపు ఓటింగ్ వేళ ఇండియా కూటమి వ్యూహరచన చేపట్టింది. ఇండియా కూటమికి భేటీకి ఆర్జేడీ హాజరుకావడంతో రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఒక్కొక సభ్యుడు ఉన్న పార్టీలను కూడా ఈ కూటమి సంప్రదిస్తోంది.

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా అనిల్ చంద్ర పునేఠా

(మొదటిపేజీ తరువాయి)

ఎస్ఈసీగా నియమిస్తూ ప్రభుత్వం జీఓను విడుదల చేయనుంది. అనిల్ చంద్ర పునేఠా గతంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శిగా పని చేశారు. ప్రస్తుతం ఆయన విజిలెన్స్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గవర్నర్ ఆమోదం లభించడంతో ప్రభుత్వం అధికారిక జీఓ జారీ చేసి.. అనిల్ చంద్ర పునేఠాకు పూర్తి బాధ్యతలు అప్పగించనుంది. పంచాయతీలు, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్తుల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నియామకం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అనిల్ చంద్ర పునేఠా ఐఏఎస్ 1984 బ్యాచ్ అధికారి. రాష్ట్రంలో వివిధ కీలక శాఖల్లో పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. గతంలో కొన్ని సందర్భాల్లో ఎన్నికల సంబంధిత బాధ్యతలు కూడా నిర్వహించిన విషయం తెలిసిందే. జీఓ విడుదలైన వెంటనే అధికారికంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా అనిల్ చంద్ర పునేఠా బాధ్యతలు చేపట్టనున్నారు.

## రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా మరోమారు హరివంశ్

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. హరివంశ్ నేతృత్వంలో సభ మరింత శక్తిమంతం అవుతుందని అన్నారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా నూతన ఉపసభాపతికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రతిపక్షానికి కూడా తగిన ప్రాధాన్యం ఇస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఆయన అందరి వాడని అన్నారు. ఇటీవల ఆయన రాజ్యసభ పదవీకాలం ముగిసింది. దీంతో ఆయనను రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేశారు.

## రాష్ట్రంలో ఎక్సైజ్ పాలసీలో మార్పులు

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. జగన్ రెడ్డి పాలనలో సరైన బ్రాండ్లు అందుబాటులో లేక ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చుకుని తాగాల్సి వచ్చిందని విమర్శించారు. దేశంలోనే అతిపెద్ద మద్యం స్కామ్ వైసీపీ ప్రభుత్వంలోనే జరిగిందని, దాదాపు రూ.3,500 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, చిత్తూరు ప్రాంతాల్లో అత్యాధునిక ల్యాబ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. మద్యం నాణ్యతను పరీక్షించి, ప్రజలకు హానికరంగా ఉన్న బ్రాండ్లను పూర్తిగా తొలగించినట్లు చెప్పారు. ప్రజలు విచ్చలవిడిగా మద్యం సేవించకుండా ఉండేందుకు వైన్ షాపుల్లో ప్రత్యేక గదుల (రూమ్) అనుమతులు కూడా ఇచ్చామని మంత్రి వివరించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మద్యం విధానంలో మరిన్ని మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.


## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు 10 మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

(మొదటిపేజీ తరువాయి)



మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ పక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన 326 ఓట్లను ఎన్డీఏ సాధించలేకపోయింది. దీంతో మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటు న్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోడీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360 మంది మద్దతు కావాలి. అధికార ఎన్డీఏ కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. అందువల్ల మరో 68 మంది మద్దతు అవసరం. మరోవైపు విపక్షాల బలం 233. వీరు కాకుండా స్వతంత్రులు, తటస్థ పార్టీలకు చెందిన వారు కలిసి 15 మంది ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే బిల్లు గట్టెక్కే అవకాశం ఉందని అధికార ఎన్డీఏ భావించింది. సాయంత్రం 6 గంటలకు లోక్‌సభలో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించాక, ఈ బిల్లులపై ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ప్రధాని మోడీ కూడా సభలోనే ఉన్నారు. ఓటింగ్ అనంతరం కిరణ్ రిజిజు ప్రకటన చేశారు. దీంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్ల ప్రకటించారు.

## ప్రపంచానికి ఇరాన్ శుభవార్త




(మొదటిపేజీ తరువాయి)

అమాంతంగా పడిపోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉ ంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చుని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉ న్నంత వరకు హర్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడ డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. దీంతో పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు కొనసాగను న్నాయని తెలిపారు. ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉ ద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.

## తల్లిని, చెల్లిని గెంటేసిన వ్యక్తి మహిళా పక్షపాతి అవుతారా..?

(మొదటిపేజీ తరువాయి)



ఐదేళ్ల పాలనలో నేరాలు ఏ స్థాయిలో పెరిగాయో ఆ నివేదిక చెంపదెబ్బ కొట్టినట్లు చెబుతోంది. దక్షిణాదిలో మనకంటే పెద్ద రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడును వెనక్కి నెట్టి ఏపీని నేరాల్లో నంబర్ వన్ చేసిన ఘనత మీ జగన్ రెడ్డిది కాదా?" అని శిరీష ప్రశ్నించారు.

దళితులపై అఘాయిత్యాల్లో కూడా రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని, మీ హయాంలో జరిగిన నేరాల చిట్టా చూస్తే ముఖం ఎక్కడ పెట్టుకుంటారని ఆమె నిలదీశారు. చంద్రబాబు పాలనకు, జగన్ గందరగోళ పాలనకు నక్కకూ నాగలోకానికీ ఉన్నంత తేడా ఉందని శిరీష అన్నారు.

"ఎన్టీఆర్ గారు ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పిస్తే, చంద్రబాబు గారు డ్వాక్రా సంఘాలతో కోటి మంది మహిళలకు ఆర్థిక సాధికారత ఇచ్చారు. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చి మహిళలను మహారాణులను చేశారు. కానీ, జగన్ రెడ్డి పాలనలో ఏం జరిగింది? అమరావతికి భూములిచ్చిన ఆడబిడ్డలను నడిరోడ్డుపై ఈడ్చి, వారిపై డ్రోన్లు తిప్పి వేధించిన క్రూరమైన చరిత్ర మీది. సొంత తల్లికి, చెల్లికి గౌరవం ఇవ్వని జగన్ రెడ్డి, రాష్ట్ర మహిళలకు మేలు చేశామని చెప్పుకోవడం ఈ శతాబ్దపు అతిపెద్ద జోక్" అని ఆమె విమర్శించారు.

వైసీపీ సోషల్ మీడియా సైకోలు టీడీపీ, జనసేన వీరమహిళలపై పెట్టిన అశ్లీల పోస్టుల ఆధారాలన్నీ తమ వద్ద ఉ న్నాయని, తాను కూడా బాధితురాలినేనని శిరీష ఆవేదన వ్యక్తం చేశారు. "జగనన్న వదిలిన బాణం అని పాదయాత్ర చేసిన చెల్లి షర్మిలపైనే నీచమైన పోస్టులు పెట్టిస్తున్నారు. ఆస్తిలో వాటా అడిగినందుకు కన్నతల్లిని బయటకు గెంటేసిన చరిత్ర జగన్‌ది. సొంత బాబాయ్ వివేకానంద రెడ్డిని చంపిన వారిని శిక్షించాలని పోరాడుతున్న ఆయన కూతురు సునీత రెడ్డిపై సాక్షి పత్రికలో రాయిస్తున్న రాతలు ఎంత అసహ్యంగా ఉ న్నాయో ప్రజలు గమనిస్తున్నారు. ఇంతటి దమనకాండ సాగించి, ఈరోజు మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు" అని శిరీష సవాల్ విసిరారు.

జగన్ హయాంలో జరిగిన దారుణాలను ఆమె పేరుపేరునా ప్రస్తావించారు. 'జై జగన్' అనలేదని చంద్రయ్యను గొంతు కోసి చంపడం, మాస్క్ అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్‌ను వేధించి చంపడం, తన సోదరిని ఏడిపించారని అడిగిన పదేళ్ల బాలుడు అమర్నాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టడం వంటి రాక్షస పాలనను ప్రజలు మర్చిపోలేదన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ముగ్గురు మహిళలకు కీలక శాఖలు ఇచ్చి చంద్రబాబు మహిళా పక్షపాతి అని నిరూపించుకున్నారని, వైసీపీ నేతలు ఇప్పటికైనా అబద్ధాలు ఆపి మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని గౌతు శిరీష డిమాండ్ చేశారు.

## మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం

**ఉత్తర దక్షిణ పేరుతో విభజన సరికాదు**

**ఈ దేశంలో అన్ని ప్రాంతాల వారికి సమాన హక్కులు**

**మహిళా బిల్లును వ్యతిరేకిస్తామని చెప్పడం సరికాదు**

**మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కుదరవు**

**డీలిమిటేషన్‌తో ఎస్సీ,ఎస్టీ సీట్లు పెరుగతాయి**

**వారి సీట్ల పెపును అడ్డుకోవడం సరికాదు**

**లోక్‌సభలో చర్చకు సమాధానం ఇచ్చిన అమిత్ షా**

**న్యూఢిల్లీ,ఏప్రిల్17(ప్రజా ప్రతిభ):** లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై రెండ్రోజులగా సుదీర్ఘ చర్చ జరిగింది. శు క్రవారం విపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు మాట్లాడారు. సవరణ బిల్లును ఓడిస్తామని ప్రకటించారు. అనంతరం సభలో సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు. మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉ ంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించామని అమిత్ షా పేర్కొన్నారు. మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. దిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్లు సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు. ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ బేధాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుందని అమిత్ షా పేర్కొన్నారు. మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకొని వస్తామని.. బిల్లుకు మద్దతిస్తారేమో చెప్పాలని అమిత్ షా స్పష్టం చేశారు. కూటమి లక్ష్యంగా ఘాటైన విమర్శలు చేశారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక నిర్ణయాన్ని 'ఇండి' కూటమి సభ్యులు వ్యతిరేకించడం విచారకరమని అమిత్ షా అన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు ఇవ్వకుండా అడ్డుకోవడం ఎందుకని అమిత్ షా కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల్ని ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన మూడు బిల్లులకు మహిళా రిజర్వేషన్ల బిల్లుతో విడదీయలేని సంబంధం ఉందని ఆయన వివరించారు. ఈ పక్రియ అంతా ఒక పద్ధతి ప్రకారం సాగుతోందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించడం అంటే.. ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపును వ్యతిరేకించడమేనని అమిత్ షా అన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వ్‌డ్ సీట్ల సంఖ్య పెరగాలంటే పునర్విభజన అనివార్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ సమాన ప్రాతినిధ్యం దక్కాలంటే పునర్విభజన అవసరమని అమిత్ షా నొక్కి చెప్పారు. వచ్చే సాధారణ ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు క్షేత్రస్థాయిలో అమలు చేసేలా మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందని అమిత్ షా ప్రకటించారు. సభలో ప్రస్తుతం 56 మంది మహిళా ఎంపీలు ఉండటం శుభపరిణామమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్లకు విపక్షాలు వ్యతిరేకమనే విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తప్పుపట్టారు. వారిది మహిళా వ్యతిరేక మైండ్‌సెంట్ అన్నారు. డీలిమిటేషన్‌పై విపక్షాలు ప్రభుత్వాన్ని నమ్మాలని అన్నారు. పార్లమెంటు సభ్యుల సంఖ్యను విస్తరించేందుకు, వచ్చే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేసేందుకు ముందుకు వెళ్తున్నామని చెప్పారు. మూడు బిల్లులపై లోక్‌సభలో సమగ్రంగా చర్చ జరిగిందని, అన్ని పార్టీలు తమ వాదనలు వినిపించాయని, ఇండియా కూటమి సభ్యుల్లో చాలామంది మాట్లాడారని అన్నారు. రాజ్యాంగ సవరణ వల్ల దక్షిణ భారతదేశానికి ప్రాతినిధ్యం బలహీనమవుతుందనడంలో ఎంత మాత్రం నిజం లేదని అమిత్‌షా వివరించారు. బిల్లు ఆమోదం తర్వాత దక్షిణ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే సభ్యులు, శాతం రెండూ పెరుగుతాయని వివరించారు. ప్రస్తుతం 543 మంది లోక్‌సభ సభ్యుల్లో దక్షిణాదిన 129 మంది ఎంపీలు ఉన్నారని, అది 195కు పెరుగుతుందని చెప్పారు. పార్లమెంటులో దక్షిణాది ప్రాతినిధ్యం పెరగడం వల్ల బలమైన గొంతు వినిపించే అవకాశం ఉంటుందని వివరించారు.

## రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వం

(మొదటిపేజీ తరువాయి)

భాజపా నేత సుబ్రహ్మణ్య స్వామి, కర్ణాటకకు చెందిన భాజపా కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ డిమాండ్ చేస్తున్నారు. బ్రిటన్‌లో నమోదైన ఓ కంపెనీకి రాహుల్ గాంధీ డైరెక్టర్, సెక్రటరీగా ఉన్నారని సుబ్రహ్మణ్య స్వామి కొంతకాలంగా చెబుతున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో తనను తాను బ్రిటిష్ పౌరుడిగా రాహుల్ గాంధీ పేర్కొన్నట్లు స్వామి తెలిపారు. వేరే దేశంలో పౌరుడిగా ఉ న్న వ్యక్తి ఆ దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందన్నారు. అలా చేయకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 9, భారతీయ పౌరసత్వ చట్టం, 1955ని ఉ ల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. ఇదే అంశంపై గతంలో కేంద్రానికి కూడా లేఖ రాశారు. మరోవైపు, రాహుల్ గాంధీ పౌరసత్వానికి సంబంధించిన రికార్డులు ఉన్నాయని విఘ్నేశ్ చెబుతున్నారు. ఈ క్రమంలోనే న్యాయస్థానాలను ఆశ్రయించారు. పౌరసత్వానికి సంబంధించిన అంశాలపై నిర్ణయం తీసుకునే అధికారం తనకు లేదంటూ లఖ్‌నవూలోని ప్రత్యేక ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు గతంలో శిశిర్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. దాంతో అతడు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలోనే తాజా ఆదేశాలు వెలువడ్డాయి.

## బాధ్యతారహితంగా రాహుల్ ప్రసంగం




(మొదటిపేజీ తరువాయి)

పట్టుకుని జాదూఘర్, ఓ మ్యాజిషన్ అని, ఓ సైనిక శక్తిని అవహేళన చేసేలా రాహుల్ గాంధీ మాట్లాడారని.. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ.. మోదీపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలందరికీ రాహుల్ ఫ్రస్టేషన్ అనేది తేటతెల్లమవుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ విమర్శించారు. ఓ ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన అర్హతలు రాహుల్ గాంధీకి ఏమాత్రం లేవని ఎద్దేవా చేశారు. దేశ ప్రధాని మోదీ డెసిషన్, లీడర్ షిప్‌ని ప్రజలందరూ చూశారని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి కళ్లముందు కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయంగా భారతదేశానికి ఖ్యాతి తీసుకొచ్చేలా ప్రధాని మోదీ చర్యలు చేపట్టారని ఉద్ఘాటించారు. మన సైనిక శక్తిని, దేశ భద్రతను అవమానించే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడటం అత్యంత హేయమని ఆగ్రహించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పేలా ప్రధాని మోదీ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని ప్రస్తావించారు. సైనికుల బలం మన దేశ భద్రత సత్తా ఏంటో తెలిసి పాకిస్థాన్ కూడా తమపై దాడులు జరిగాయని ఒప్పుకుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. అలాంటి దేశ భద్రతపై, సైనికులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఏ శక్తివంతమైన దేశానికి మన దేశం తీసిపోకుండా చేశారని చెప్పారు. నల్లధనాన్ని కట్టడి చేసినందుకు దేశ ప్రజలందరూ స్వాగతించారని అన్నారు. ప్రజల విజ్ఞతను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారా..? అని దుయ్యట్టారు. ఎవరి హయాంలో ఎలా పాలనా సాగిందో ప్రజలందరూ మర్చిపోలేదని చెప్పారు. 2జీ స్కాం దగ్గర నుంచి కోల్ స్కాం వరకు లక్షల కోట్లు ఏవిధంగా దోచుకున్నారో అందరికీ తెలుసునని అన్నారు. మహిళల సాధికారత కోసం తీసుకొస్తున్న బిల్లును వ్యతిరేకించటం రాహుల్ గాంధీ మనస్తత్వం ఏంటో అర్థమవుతుందని విమర్శించారు. అవినీతి, ఆరోపణ లేకుండా అత్యంత పారదర్శకంగా మోదీ పాలన అందిస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# పెద్దక్కను పరామర్శించిన అన్నా వెంకట రాంబాబు





ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ):

మార్కాపురం మండలం, శివరాంపురం గ్రామానికి చెందిన, మాజీ సర్పంచ్ కుటుంబానికి చెందిన దయ్యాల పెద్దక్క అనారోగ్యంతో బాధపడుతుండగా, గిద్దలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ఆమెను పరామర్శించారు. మార్కాపురం పట్టణంలోని ఎన్ఎస్ నగర్‌లో ఉన్న ఆరోగ్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పెద్దక్కఆరోగ్య పరిస్థితిపై వైద్యుడు నల్లబోతుల మనోజ్ కుమార్‌తో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.ఆమెకు అందుతున్న వైద్యం, చికిత్స విధానం, ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలపై వైద్యులతో చర్చించి, అవసరమైన మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పెద్దక్క త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సమయంలో కుటుంబ సభ్యుల బాధను పంచుకుని, ఏ అవసరం వచ్చినా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రాంత ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అవసరమైన సమయంలో ముందుండే తన బాధ్యతగా భావించి పరామర్శకు వచ్చినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సదుపాయాల ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం మరింత శ్రద్ధ పెట్టాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సమాజానికి చెందిన నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వాల్మీకి నాయకుడు, కొండేపల్లి మాజీ ఎంపిటిసి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ మాగి పోలయ్య, రాష్ట్ర వాల్మీకి నాయకుడు, బీసీ సంక్షేమ సంఘ నాయకుడు నల్లబోతుల శ్రీనివాసులు, వాల్మీకి మహర్షి దేవాలయ కమిటీ అధ్యక్షుడు, పీఆర్‌టీయూ ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మండ్ల రామాంజనేయులు, కమిటీ ప్రధాన కార్యదర్శి మండ్ల శ్రీనివాసులు, దయ్యాల భాగ్యలక్ష్మి, గడ్డి ఈశ్వరమ్మ, దయ్యాల సుబ్బారావు తదితరులు హాజరయ్యారు.

## మార్కాపురం కోర్టులో లాయర్ల విధుల బహిష్కరణ




ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 17, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం కోర్టులో నేడు న్యాయవాదులు సమగ్రంగా తమ విధులను బహిష్కరించారు. కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆలీ జహీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.అనంతపురం బార్ అసోసియేషన్‌కు చెందిన చంద్రశేఖర్ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అడ్వకేట్లపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదులపై దాడులు జరగడం అనేది న్యాయ వ్యవస్థ పట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు కొనసాగితే ప్రజలకు న్యాయం అందించే ప్రక్రియ దెబ్బతింటుందని హెచ్చరించారు.మార్కాపురం కోర్టు పరిధిలో మొత్తం 116 మంది న్యాయవాదులు ఈ బహిష్కరణలో పాల్గొన్నారు. దాంతో కోర్టులో విచారణలు, పిటిషన్ల పరిశీలన వంటి అనేక కార్యక్రమాలు ప్రభావితమయ్యాయి. కేసుల విచారణలు వాయిదా పడినట్లు సమాచారం. కోర్టుకు వచ్చిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.న్యాయవాదులపై దాడులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.న్యాయవాదులకు భద్రత కల్పించేలా ప్రత్యేక విధానాలు అమలు చేయాలని సూచించారు.ఈ నిరసన సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ, న్యాయవాదులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి భద్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. న్యాయవాదులపై దాడులు జరిగితే అది న్యాయ వ్యవస్థపై నేరుగా దాడిగా పరిగణించాల్సి ఉంటుందని తెలిపారు.అదేవిధంగా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే నిరవధిక విధుల బహిష్కరణకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు.మరోవైపు, ఈ ఘటనపై మార్కాపురం ప్రాంత ప్రజలు కూడా స్పందించారు. న్యాయవాదులపై దాడులు జరగడం సమాజానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. న్యాయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం నిలుపుకోవాలంటే ఇటువంటి సంఘటనలను కఠినంగా ఎదుర్కోవాలని సూచించారు.మొత్తంగా, న్యాయవాదుల విధుల బహిష్కరణ మార్కాపురం కోర్టు కార్యకలాపాలపై ప్రభావం చూపింది. ఈ సమస్యకు తక్షణ పరిష్కారం కనుగొనాలని, న్యాయవాదులకు రక్షణ కల్పించాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టమవుతోంది.

## ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శంగా నిలిచిన మహనీయులు

### - సర్వేపల్లి రాధాకృష్ణ సేవలు చిరస్మరణీయం, అన్నా రాంబాబు



ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 17,(ప్రజా ప్రతిభ):

భారతదేశ విద్యా, తత్వశాస్త్ర రంగాలకు అపార కీర్తి తీసుకొచ్చిన మహనీయుడు, సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ వృత్తిని ఉన్నత స్థాయికి చేర్చి, విద్యకు విలువలు జోడించిన మహోన్నత వ్యక్తిగా ఆయనను స్మరించుకున్నారు. విద్యా రంగంలో ఆయన చేసిన సేవలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి ఒక పవిత్ర బాధ్యతగా భావించి పనిచేసిన వ్యక్తిగా రాధాకృష్ణ నిలిచారని తెలిపారు. గురువు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాకుండా, విద్యార్థుల జీవితాలను మలిచే శిల్పి అని పేర్కొన్నారు. ఆ భావనను తన జీవితాంతం ఆచరణలో చూపించిన మహనీయుడు రాధాకృష్ణ అని అన్నారు. విద్యకు విలువలు జోడించిన మహనీయుడు, రాధాకృష్ణ విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, జీవితానికి అవసరమైన విలువలను అందించే సాధనంగా తీర్చిదిద్దారని చెప్పారు. నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యత వంటి విలువలను విద్యార్థుల్లో నాటడం ద్వారా సమాజాన్ని సుస్థిరంగా నిర్మించవచ్చని ఆయన నమ్మకం అని తెలిపారు. అదే మార్గాన్ని ప్రతి ఉపాధ్యాయుడు అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు. తత్వశాస్త్రంలో ఆయన సాధించిన ప్రావీణ్యం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు. భారతీయ తత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, భారతదేశ ప్రతిష్టను పెంచిన వ్యక్తిగా ఆయన నిలిచారని వివరించారు. విద్య, తత్వం, నైతికతలను సమన్వయం చేసిన అరుదైన మేధావిగా ఆయనను కొనియాడారు. సాధారణ జీవనశైలిని అనుసరిస్తూనే ఉన్నత లక్ష్యాలను సాధించిన వ్యక్తిగా రాధాకృష్ణ నిలిచారని పేర్కొన్నారు. ఆడంబరాలకు దూరంగా ఉండి, జ్ఞానానికి ప్రాధాన్యత ఇచ్చిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుందని అన్నారు. వ్యక్తిత్వ వికాసం కోసం సరైన దారి చూపిన మహనీయుడిగా ఆయనను గుర్తు చేసుకున్నారు.ప్రస్తుత కాలంలో యువతలో విలువలు తగ్గిపోతున్న నేపథ్యంలో, రాధాకృష్ణ ఆలోచనలు ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం కాకుండా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. ఆ దిశగా గురువులు కీలక పాత్ర పోషించాలని అన్నారు.దేశ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన చేసిన సూచనలు ఇప్పటికీ ప్రాముఖ్యత కలిగినవేనని తెలిపారు. విద్యలో నాణ్యత పెంపు, సమాన అవకాశాలు, గురువుల గౌరవం వంటి అంశాలపై ఆయన ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. సమాజంలో గురువులకు తగిన గౌరవం లభించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువుల స్థానం ఉన్నతంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ గురువులను స్మరించుకుని కృతజ్ఞతలు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, విద్యావేత్తలు పాల్గొని రాధాకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఆయన బోధనలు, ఆలోచనలు ఎప్పటికీ ప్రాసంగికంగానే ఉంటాయని పేర్కొన్నారు.ఆదర్శాలను అనుసరించడమే నిజమైన నివాళి,రాధాకృష్ణ చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారానే నిజమైన నివాళి చెల్లించినట్టవుతుందని అభిప్రాయపడ్డారు. విద్యను సేవగా భావించి, సమాజ అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్య సమాజ నిర్మాణానికి పునాది అని, మంచి విద్య ఉన్నప్పుడే మంచి సమాజం నిర్మితమవుతుందని తెలిపారు. ఆ దిశగా ప్రతి ఉపాధ్యాయుడు తన బాధ్యతను గుర్తించి పనిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, విద్యా రంగంలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టాలని, అన్నా రాంబాబు పిలుపునిచ్చారు.

# శ్రీహరి అరెస్టుపై ఆగ్రహావేశం

### - కూటమి ప్రభుత్వ విధానాలపై నాగ మల్లేశ్వరి ఘాటు విమర్శలు

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 17,(ప్రజా ప్రతిభ):



రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు ప్రజాస్వామ్యానికి, విఘాతం కలిగించేలా ఉన్నాయని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మంచా నాగ మల్లేశ్వరి తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో చట్టం, రాజ్యాంగం పట్ల గౌరవం తగ్గిపోయిందని, అధికార దుర్వినియోగం రోజురోజుకు పెరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమం, అభివృద్ధి, భద్రత వంటి అంశాలు పక్కనపెట్టి , రాజకీయ ప్రతీకార చర్యలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. గత ఇరవై రెండు నెలలుగా ప్రజల సమస్యలను పట్టించుకోవడంలో, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, బదులుగా రాజకీయ ప్రత్యర్థులపై కేసులు మోపడం, అన్యాయ అరెస్టులు చేయడం ప్రధాన ధోరణిగా మారిందని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విభేదాలను అణచివేయడం కాదు, చర్చల ద్వారా పరిష్కరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ నేపథ్యంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి అరెస్టును ఆమె తీవ్రంగా ఖండించారు. చట్టబద్ధ విధానాలను పూర్తిగా విస్మరించి, ముందస్తు సమాచారం ఇవ్వకుండా అరెస్ట్ చేయడం,తీవ్ర ఆందోళన కలిగించే విషయమని తెలిపారు.యూనిఫాం ధరించని వ్యక్తులు రోడ్డుమధ్యలో అడ్డగించి తీసుకెళ్లడం, పోలీస్ చర్యగా కాకుండా అపహరణలా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఇటువంటి చర్యలు ప్రజల్లో భయం, అనిశ్చితి పెంచుతాయని పేర్కొన్నారు. అరెస్టు అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకపోవడం, మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొన్నారు. అరెస్టు జరిగిన తర్వాత ఇరవై నాలుగు గంటలు గడిచినా కోర్టు ముందు, హాజరు పరచకపోవడం చట్టానికి విరుద్ధమని స్పష్టం చేశారు. ఈ ఆలస్యంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని ఆమె అన్నారు. చట్టపరమైన లోపాలు బయటపడతాయనే భయంతోనే ఆలస్యం చేస్తున్నారనే అనుమానం వ్యక్తం చేశారు. శ్రీహరి అరెస్టుకు సంబంధించిన దృశ్య ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అవసరమైతే సంబంధిత అధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ ఘటనను ఒక వ్యక్తిగత అంశంగా కాకుండా, రాష్ట్రంలో పెరుగుతున్న రాజకీయ ధోరణికి నిదర్శనంగా చూడాలని ఆమె పిలుపునిచ్చారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో అల్లరి ధోరణులు, గ్రూప్ రాజకీయాలు పెరుగుతున్నాయని, అధికారాన్ని స్వప్రయోజనాలకు వినియోగించడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని హెచ్చరించారు. అయినప్పటికీ న్యాయ వ్యవస్థపై తమకు విశ్వాసం ఉందని, చట్టబద్ధ మార్గాల్లోనే పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. శ్రీహరి కేసులో న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గబోమని పేర్కొన్నారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, న్యాయ బృందం కలిసి ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. అధికార దుర్వినియోగానికి తగిన ప్రతిఫలం తప్పదని, ప్రజలు ప్రతి అంశాన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. చివరికి న్యాయమే గెలుస్తుందనే నమ్మకంతో ముందుకు సాగుతామని నాగ మల్లేశ్వరి స్పష్టం చేశారు.

# బీసీ రిజర్వేషన్లలో అన్యాయంపై ఆందోళన పెరుగుతోంది

### - స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ-ఈ వర్గం పోటీని అడ్డుకోవాలని డిమాండ్

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 17,(ప్రజా ప్రతిభ):



రాష్ట్రంలో బీసీ వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్ల అమలులో తీవ్ర అసమానతలు చోటుచేసుకుంటున్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ పద్మజా యాదవ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కులు క్రమంగా దెబ్బతింటున్నాయని, ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలలో జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని ఆమె స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా మతాధారిత రిజర్వేషన్లు అమల్లో లేవని, అయితే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రమే బీసీ–ఈ వర్గంగా ముస్లిం మైనారిటీలకు ప్రత్యేక అవకాశాలు కల్పించడం వల్ల సంప్రదాయ బీసీ వర్గాల హక్కులు క్షీణిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ విధానం వల్ల బీసీల మధ్య అంతర్గత అసమానతలు పెరిగి, అసలు లక్ష్యంగా ఉన్న సామాజిక న్యాయం దెబ్బతింటోందని ఆమె అభిప్రాయపడ్డారు.విద్య, ఉద్యోగ రంగాలకు పరిమితమైన బీసీ–ఈ రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల వరకు విస్తరించడం చట్టబద్ధతపై అనేక సందేహాలను రేకెత్తిస్తోందని ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలుగా, జడ్పీటీసీలు, జడ్పీ చైర్మన్ పదవులు బీసీ రిజర్వ్ కేటగిరీల్లో ఉన్నప్పుడు ఆ స్థానాల్లో బీసీ ఏ, బి, సి, డి వర్గాలకు చెందినవారే పోటీ చేయాల్సిన పరిస్థితి ఉండాలని ఆమె స్పష్టం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో బీసీ–ఈ వర్గంగా గుర్తింపుపొందిన ముస్లిం మైనారిటీలు కూడా బీసీ రిజర్వ్ స్థానాల్లో పోటీ చేయడం వల్ల అసలు బీసీ వర్గాలకు అవకాశాలు గణనీయంగా తగ్గుతున్నాయని ఆమె ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాదు, పట్టణ ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొనడం వల్ల బీసీల రాజకీయ ప్రాతినిధ్యం క్షీణిస్తున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశంపై ఇప్పటికే ఉన్నత న్యాయస్థానాల్లో కేసులు కొనసాగుతున్నప్పటికీ, ఫీల్డ్ స్థాయిలో ఎలాంటి నియంత్రణ చర్యలు కనిపించడం లేదని ఆమె విమర్శించారు. ఎన్నికల ప్రక్రియలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం వల్ల అధికారులు కూడా తటస్థంగా వ్యవహరించలేకపోతున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందని ఆమె తెలిపారు. మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్లలో కౌన్సిలర్లు, చైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్ల పదవుల్లో కూడా బీసీ రిజర్వేషన్లను అతిక్రమిస్తూ నామినేషన్లు దాఖలు చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆమె వివరించారు. ఎన్నికల అధికారులు, జిల్లా యంత్రాంగం తక్షణమే జోక్యం చేసుకుని నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించాలని ఆమె డిమాండ్ చేశారు.రాజకీయ పార్టీలు బీసీలను తమ వెన్నెముకగా పేర్కొంటున్నప్పటికీ, ఇలాంటి కీలక సమస్యలపై మౌనం పాటించడం విచారకరమని ఆమె అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా బీసీ వర్గాలు నిరంతరం నష్టపోతున్నాయని ఆమె విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే బీసీలను గుర్తు చేసుకునే రాజకీయ పార్టీల ద్వంద్వ వైఖరి బయటపడుతోందని ఆమె పేర్కొన్నారు.బీసీల అభివృద్ధి పేరుతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నప్పటికీ, వాస్తవంగా వారి రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిపోతున్నదనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించడంలో విఫలమవుతున్నాయని ఆమె తెలిపారు. అధికారంలో ఉన్నవారు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆమె విమర్శించారు.బీసీ వర్గాలకు జాతీయ స్థాయిలో రిజర్వేషన్లు అమలు చేయడానికి జరిగిన చారిత్రక పోరాటాన్ని ఆమె స్మరించారు. అప్పటి ప్రధానమంత్రి వి పి సింగ్ తీసుకున్న నిర్ణయాలు, మండల్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా అమలైన రిజర్వేషన్లు బీసీలకు కొత్త దిశను చూపాయని ఆమె తెలిపారు. ఆ కాలంలో ఎదురైన వ్యతిరేకతను అధిగమించి బీసీలకు న్యాయం జరిగిందని ఆమె గుర్తు చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో బీసీ–ఈ వర్గానికి విద్య, ఉద్యోగ రంగాల్లో మాత్రమే అవకాశాలు కల్పించబడినప్పటికీ, అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వారు పోటీ చేయడం వల్ల గణనీయమైన నష్టం జరిగిందని ఆమె పేర్కొన్నారు. సుమారు ఇరవై నుండి ఇరవై ఐదు వేల మంది బీసీ ఏ, బి, సి, డి వర్గాలకు చెందిన వ్యక్తులు వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలుగా, జడ్పీటీసీలు, జడ్పీ చైర్మన్లుగా అవకాశాలు కోల్పోయారని ఆమె వివరించారు.ఇది కేవలం గణాంకాల సమస్య మాత్రమే కాకుండా, బీసీ వర్గాల రాజకీయ ఎదుగుదలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతున్న అంశమని ఆమె పేర్కొన్నారు. స్థానిక సంస్థల స్థాయిలోనే నాయకత్వం పెరిగి, పైస్థాయిలకు ఎదగడానికి అవకాశాలు లభిస్తాయని, అక్కడే అడ్డంకులు ఏర్పడితే బీసీల భవిష్యత్తు సంక్షోభంలో పడుతుందని ఆమె హెచ్చరించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.బీసీ–ఈ వర్గానికి చెందిన వారు బీసీ రిజర్వ్ స్థానాల్లో పోటీ చేయకుండా ప్రత్యేక జీవో జారీ చేయాలని కోరారు. అవసరమైతే రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టపరమైన స్పష్టత తీసుకురావాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ వర్గాలకు చెందిన ప్రజలను కులపేర్లతో పిలవడం, అవమానకరంగా ప్రవర్తించడం, సమాన హక్కులు నిరాకరించడం వంటి ఘటనలు కొనసాగుతున్నాయని తెలిపారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలపై ఇంకా వివక్ష కొనసాగడం బాధాకరమని ఆమె అన్నారు.బీసీ వర్గాల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావడం అత్యవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ చట్టం ద్వారా విద్య, ఉపాధి మాత్రమే కాకుండా రాజకీయ హక్కులను కూడా రక్షించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి బీసీ వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించేందుకు సంఘం చర్యలు ప్రారంభించిందని తెలిపారు.అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె హెచ్చరించారు.అన్ని రాజకీయ పార్టీలు బీసీ వర్గాల అభివృద్ధికి నిజాయితీగా కట్టుబడి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. బీసీల హక్కులను పరిరక్షించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు.బీసీ వర్గాల రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక గౌరవం, ఆర్థిక పురోగతి ఒకే దిశలో ముందుకు సాగాలంటే రిజర్వేషన్ల అమలులో పారదర్శకత, సమానత్వం తప్పనిసరి అని ఆమె తేల్చిచెప్పారు.

## భూకబ్జాల మాఫియా దౌర్జన్యం..

# ప్లాట్లు ధ్వంసం, బాధితుల్లో భయాందోళనలు

- కలెక్టర్ కార్యాలయం సమీపంలోనే 11 ఎకరాల భూమిపై అక్రమణ యత్నం.
- అన్నా రాంబాబు జోక్యంతో కదిలిన వ్యవహారం..
- అన్నా రాంబాబు హామీతో బాధితులకు ఊరట.



ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 17,(ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, మార్కాపురం పట్టణంలో భూకబ్జాల మాఫియా మరోసారి బహిరంగంగా రెచ్చిపోయింది.కలెక్టర్ కార్యాలయం సమీపంలోనే విలువైన భూములను లక్ష్యంగా చేసుకుని కబ్జాదారులు తెగబడుతున్న తీరు ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ఈ ఘటనలో అన్నా రాంబాబు జోక్యం తర్వాత పరిస్థితి మరింత హాట్ టాపిక్‌గా మారింది. అన్నా రాంబాబు రంగంలోకి దిగడంతో బాధితుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. నాయ్యం జరుగుతున్న భరోసా కలిగింది. వివరల్లోకి వెళితే, సర్వే నెంబర్ 1 పరిధిలో ఉన్న సుమారు 11 ఎకరాల భూమిపై జరుగుతున్న అక్రమణ యత్నాలు సంచలనం సృష్టిస్తున్నాయి. గతంలో ఈ భూమిని ప్లాట్లుగా విభజించి సుమారు 240 మందికి విక్రయించినట్లు తెలుస్తోంది. ప్రతి ప్లాట్‌కు స్పష్టమైన యాజమాన్యం ఉన్నప్పటికీ, ఇటీవల కొందరు వ్యక్తులు అకస్మాత్తుగా అక్కడికి చేరుకుని ప్లాట్లలో ఏర్పాటు చేసిన రాళ్లను పీకేసి, భూమిని చదును చేయడం ప్రారంభించారు.ఈ చర్యలు యాదృచ్ఛికం కాదని, పూర్వ ప్రణాళికతో కూడిన భూకబ్జా యత్నమని బాధితులు ఆరోపిస్తున్నారు. భూమి విలువ దాదాపు 20 కోట్లకు పైగా ఉండటంతో ఈ ప్రాంతంపై కబ్జాదారుల కన్ను పడిందని స్థానికులు చెబుతున్నారు. కొత్త జిల్లా ఏర్పాటుతో మార్కాపురం పరిసరాల్లో భూముల ధరలు పెరగడం కూడా దీనికి కారణమని భావిస్తున్నారు.నకిలీ పత్రాలు సృష్టించి అసలు యజమానులను పక్కన పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్లాట్ల సరిహద్దులను పూర్తిగా చెరిపివేయడానికే రాళ్లను తొలగిస్తున్నారని బాధితులు అంటున్నారు. రేపు చట్టపరమైన వివాదాలు వచ్చినప్పుడు తమకు అనుకూలంగా మార్చుకోవాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపడుతున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనతో ప్లాట్లు కొనుగోలు చేసిన కుటుంబాలు తీవ్ర భయాందోళనలో మునిగిపోయాయి. జీవిత పొదుపులతో కొనుగోలు చేసిన ఆస్తులు కళ్లముందే పోతున్నాయనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజూ స్థలాన్ని సందర్శిస్తూ తమ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. మహిళలు, వృద్ధులు కూడా ఈ ఘటనపై తీవ్రంగా స్పందిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బాధితులకు అండగా అన్నా రాంబాబు ముందుకు రావడం కీలక మలుపు తీసుకొచ్చింది. అన్నా రాంబాబు స్వయంగా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అన్నా రాంబాబు బాధితులతో మాట్లాడి వారి సమస్యలను వినిపించుకున్నారు. అన్నా రాంబాబు ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, జరిగిన మార్పులను గమనించారు. అన్నా రాంబాబు ఈ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నా రాంబాబు మాట్లాడుతూ, కలెక్టర్ కార్యాలయం సమీపంలోనే ఇలాంటి అక్రమాలు జరగడం బాధాకరమని తెలిపారు. అన్నా రాంబాబు అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. అన్నా రాంబాబు ఈ వ్యవహారాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పూర్తి స్థాయి విచారణ జరిపించాలని కోరారు. అన్నా రాంబాబు నకిలీ పత్రాలు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భూకబ్జాల వెనుక ఉన్న మాఫియాను వెలికితీయాలని అన్నా రాంబాబు డిమాండ్ చేశారు.బాధితులకు అన్నా రాంబాబు ధైర్యం చెప్పారు. అన్నా రాంబాబు మీకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. అన్నా రాంబాబు జోక్యంతో బాధితుల్లో కొంత నమ్మకం పెరిగింది. అన్నా రాంబాబు ముందుకు రావడం వల్ల ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని అభిప్రాయపడుతున్నారు. మార్కాపురంలో జరుగుతున్న ఈ భూకబ్జా వ్యవహారం ఇప్పుడు పెద్ద చర్చగా మారింది. అన్నా రాంబాబు ఈ సమస్యను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. అన్నా రాంబాబు మరోసారి అధికారులను, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూకబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, బాధితుల ఆస్తులను రక్షించాలని అన్నా రాంబాబు స్పష్టం చేశారు. బాధితులకు పూర్తి భరోసా కల్పించే వరకు వెనక్కి తగ్గేది లేదని అన్నా రాంబాబు తేల్చి చెప్పారు.మార్కాపురంలో భూకబ్జాలపై పోరాటం కొనసాగుతుందని అన్నా రాంబాబు ప్రకటించారు.

## పంచాయతీ అభివృద్ధి అధికారుల శిక్షణ

# కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### రాయవరంలో శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు.




మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 17, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం మండలం రాయవరం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పంచాయతీ అభివృద్ధి అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ విజయ సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, అక్కడి పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, గ్రామపంచాయతీలలో ప్రజలలో పాజిటివ్ అభిప్రాయం తక్కువగా ఎందుకు ఏర్పడుతోందని ఒక్కొక్కరిని ప్రశ్నిస్తూ వివరాలు తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో అమలు అవుతున్న పథకాలపై ప్రజల నమ్మకం పెంచడం ప్రతి అధికారుడి బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రతి గ్రామపంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయాలంటే పర్యవేక్షణ కట్టుదిట్టంగా ఉండాలని సూచించారు. ఇంటింటికీ చెత్త సేకరణకు వినియోగిస్తున్న రిక్షాలు ప్రతిరోజూ నిరంతరంగా తిరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించడం అత్యంత కీలకమని తెలిపారు.గ్రామాల్లో పరిశుభ్రత, చెత్త నిర్వహణ పద్ధతులు మెరుగుపడితేనే ప్రజల ఆరోగ్యం కాపాడబడుతుందని, అదే సమయంలో ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉంటుందని చెప్పారు. చెత్తను వనరుగా మార్చే విధానాన్ని ప్రతి గ్రామంలో కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ అభివృద్ధి అధికారులు తమ తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ తనిఖీతో శిక్షణ కార్యక్రమానికి కొత్త ఉత్సాహం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో అమలు అయ్యే కార్యక్రమాలపై మరింత దృష్టి పెట్టాలని, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని కలెక్టర్ సూచించినట్లు తెలిపారు.

# శ్రీశైలంలో భారీగా మద్యం పట్టివేత



మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 17, (ప్రజా ప్రతిభ):

శ్రీశైలం ప్రాంతంలో అక్రమ మద్యం రవాణా, విక్రయాలపై పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టగా, భారీ స్థాయిలో మద్యం పట్టుబడింది. బస్సులో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఐదుగురు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఆత్మకూరు ప్రాంతానికి చెందిన ఈ ఐదుగురు మహిళల వద్ద నుండి మొత్తం 314 క్వార్టర్ బాటిల్స్, అదనంగా 24 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం శ్రీశైలానికి తీసుకువచ్చి అక్రమంగా విక్రయిస్తున్నట్లు విచారణలో బయటపడింది.పోలీసుల సమాచారం ప్రకారం, ఈ మహిళలు ప్రధానంగా భిక్షాటన చేసే వ్యక్తులు, హోటళ్లలో పనిచేసే సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. రోజువారీగా వచ్చే యాత్రికుల రద్దీని కూడా వీరు వినియోగించుకుంటున్నట్లు అనుమానం వ్యక్తమవుతోంది.శ్రీశైలం పట్టణంలో మరుగుదొడ్లు, ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు, సిద్ధి రామప్ప కాంప్లెక్స్ వంటి రద్దీ ప్రాంతాల్లో ఈ అక్రమ వ్యాపారం సాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో నిఘా పెంచి ప్రత్యేక దాడులు నిర్వహించడంతో ఈ వ్యవహారం బయటపడింది.పట్టుబడిన మద్యం మొత్తం స్వాధీనం చేసుకుని, మహిళలపై కేసు నమోదు చేశారు. అక్రమ మద్యం రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.శ్రీశైలం వంటి పుణ్యక్షేత్రంలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు జరగడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వైస్సార్సీపీ బీసీ సెల్

# సెక్రటరీగా పి.వి. అనిల్ కుమార్ బాధ్యతలు



మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 17, (ప్రజా ప్రతిభ):

వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లా బీసీ సెల్ సెక్రటరీగా పి.వి. అనిల్ కుమార్ నియామకం . పార్టీ పట్ల దీర్ఘకాలంగా నిబద్ధతతో పనిచేస్తూ, క్రమశిక్షణకు కట్టుబడి ఉన్న నాయకుడిగా గుర్తింపు పొందిన, అనిల్ కుమార్‌కు ఈ బాధ్యతలు అప్పగించడం విశేషంగా భావిస్తున్నారు. పార్టీ నిర్మాణంలో ఆయన చేసిన కృషిని గుర్తించిన, నాయకత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లాలో బీసీ వర్గాల ప్రాతినిధ్యం, వారి సమస్యలపై పట్టున్న నాయకుడిగా అనిల్ కుమార్‌కు మంచి గుర్తింపు ఉంది. గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయిల వరకు కార్యకర్తలతో సత్సంబంధాలు కలిగి ఉండటం, సమస్యలను అర్థం చేసుకుని పరిష్కార దిశగా కృషి చేయడం ఆయనకు ఉన్న ప్రత్యేకతగా పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నియామకం పార్టీకి మరింత బలం చేకూర్చే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తనపై ఉంచిన నమ్మకానికి అనిల్ కుమార్ స్పందిస్తూ, తనకు అప్పగించిన బాధ్యతను పూర్తి స్థాయిలో నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని, ముఖ్యంగా బీసీ వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకుని కార్యాచరణ రూపొందిస్తానని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను విస్తరించి, ప్రతి కార్యకర్తను చురుకుగా మార్చే దిశగా పనిచేస్తానని వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన వంటి అంశాలను ప్రధానంగా తీసుకుని ముందుకు సాగుతానని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేస్తూ, గ్రామాల నుంచి పట్టణాల వరకు బీసీ వర్గాలను మరింతగా పార్టీ వైపు ఆకర్షించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. యువత, మహిళలు, కార్మిక వర్గాలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. కార్యకర్తలకు ప్రోత్సాహం అందిస్తూ, వారికి దిశానిర్దేశం చేయడంలో ముందుంటానని తెలిపారు. అనిల్ కుమార్ నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో బీసీ సెల్ మరింత చురుకుగా పనిచేస్తుందని, జిల్లా వ్యాప్తంగా పార్టీకి కొత్త ఊపు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర కీలకమవుతుందని పేర్కొంటున్నారు. ఈ నియామకం ద్వారా ప్రకాశం జిల్లాలో వైఎస్సార్‌సీపీ బలోపేతం దిశగా మరింత వేగం పెరుగుతుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బీసీ వర్గాల మద్దతును మరింతగా సమీకరించడంలో ఈ నిర్ణయం కీలకంగా మారే అవకాశముందని విశ్లేషిస్తున్నారు. మొత్తం మీద అనిల్ కుమార్ నియామకం పార్టీకి శక్తినిచ్చే అడుగుగా భావించబడుతోంది.

## గ్రామీణ వైద్యుల సమస్యలను

# ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

- ఎమ్మెల్సీ, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు టి.డి. జనార్దన్ హామీ
- ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ సభ్యులు



మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 17 ( ప్రజా ప్రతిభ)

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ,పీఎంపీ పారామెడికల్ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు టి.డి. జనార్దన్ హామీ ఇచ్చారు.విజయవాడలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్ఎంపీ మరియు పీఎంపీ పారామెడికల్ యూనియన్ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సుమారు 1500 మందికి పైగా గ్రామీణ వైద్యులు ఉన్నారని, తమ సేవలను గుర్తించి ప్రత్యేక గుర్తింపు కల్పించాలని కోరారు.తమ సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని, అలాగే అసెంబ్లీ లేదా రాజ్యసభలో ప్రస్తావించి తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించి, వృత్తిపరమైన రక్షణ కల్పించాలని కోరారు.అసోసియేషన్ సభ్యుల విన్నపంపై టి.డి. జనార్దన్ సానుకూలంగా స్పందించారు. గ్రామీణ వైద్య వ్యవస్థలో వీరి పాత్ర కీలకమని, వీరి సమస్యలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. తమ సమస్యలపై సానుకూలత వ్యక్తం చేసినందుకు యూనియన్ నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎల్. రాజు, రాష్ట్ర స్థాయి నాయకులు ఖాజావలి, జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ ఇమాంసా, జిల్లా మాజీ అధ్యక్షులు సింగయ్య, నాయకులు గుంటూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దనాగులవరం

# ముస్లిం స్మశాన స్థలం వివాదం

### - ఫిర్యాదుల మేరకు తహసిల్దార్ చిరంజీవి పరిశీలన

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 17,(ప్రజా ప్రతిభ):

మార్కాపురం నియోజకవర్గంలోని పెద్దనాగులవరం గ్రామంలో ముస్లిం మైనారిటీకి చెందిన స్మశాన స్థలం వివాదానికి దారి తీసింది. గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆ స్మశాన స్థలాన్ని తమ వర్గానికి చెందిన వారికి, అలాగే ముస్లిం కమిటీకి చెందిన కొందరికి విక్రయించినట్లు ఆరోపణలు రావడంతో ఉద్రిక్తత నెలకొంది.ఈ వ్యవహారంపై గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో తహసిల్దార్ చిరంజీవి రెవెన్యూ సిబ్బందితో కలిసి సంబంధిత ప్రదేశాన్ని పరిశీలించారు. స్మశాన స్థలానికి సంబంధించిన భూ రికార్డులు, సరిహద్దులు, వినియోగం వంటి అంశాలపై



సమగ్రంగా విచారణ చేపట్టారు.పరిశీలన సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన అధికారులు, స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు. స్మశాన స్థలాన్ని వ్యక్తిగతంగా విక్రయించడం చట్ట విరుద్ధమని, ఈ విషయంలో నిజానిజాలు నిర్ధారించిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ ఘటనతో గ్రామంలో చర్చలు ముదిరాయి. మైనారిటీ వర్గానికి చెందిన స్మశాన స్థలం పరిరక్షణపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు విచారణను వేగవంతం చేసి సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# రేషన్ పంపిణీలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 17,(ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా, యర్రగొండపాలెం, రేషన్ పంపిణీ వ్యవస్థలో అవినీతి, నిర్లక్ష్యం సహించబోమని డీఎస్ఓ డి అంకయ్య స్పష్టం చేశారు. రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు సమయానికి, పూర్తిగా అందేలా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని హెచ్చరించారు. యర్రగొండపాలెం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ పంపిణీ విషయంలో ఎక్కడైనా నిర్లక్ష్యం కనబడితే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రతి కార్డుదారునికి ప్రభుత్వం అందిస్తున్న సరుకులు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈకేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎవరూ మిగలకుండా పూర్తి చేయాలని డీలర్లను ఆదేశించారు. వేసవికాలం నేపథ్యంలో రేషన్ దుకాణాల వద్దకు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ప్రజలకు సౌకర్యాలు కల్పించడం కూడా డీలర్ల బాధ్యతలో భాగమని గుర్తుచేశారు.అనంతరం హెచ్‌పి గ్యాస్ గూడెంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి ఆలస్యం, నిర్లక్ష్యం ఉండకూడదని ఏజెన్సీ సిబ్బందిని హెచ్చరించారు. వినియోగదారులకు గ్యాస్ సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమం ముగిసిన అనంతరం రేషన్ డీలర్లు డీఎస్ఓ డి అంకయ్యను శాలువాతో



సన్మానించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మంజునాధరెడ్డి, ఎన్‌ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, డీలర్ల సంఘం అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి మ్యాక్స్, కృష్ణ, కిషోర్, వలి, బ్రహ్మారెడ్డి, గంగయ్య, అయ్యుబ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉంటే ఒక నీతి.. ప్రతిపక్షంలో ఉంటే మరో నీతా?:

## - మార్కాపురం మండల దివ్యాంగుల విభాగం అధ్యక్షులు లుంజల శేఖర్





ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి , ఏప్రిల్ 17, (ప్రజా ప్రతిభ):

?నాడు జగన్ పూజలపై విమర్శలు.. నేడు బాబు పుట్టినరోజు వేడుకలపై అదే తరహా హంగులు.. ?రాజకీయాల్లో నైతికత అనే పదం కాలక్రమేణా కనుమరుగవుతోందని, మార్కాపురం మండల దివ్యాంగుల విభాగం అధ్యక్షులు లుంజల శేఖర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తాము చేస్తే సంసారం, పక్కవాడు చేస్తే వ్యభిచారం అన్న చందంగా, నేటి రాజకీయ నాయకుల తీరు కనిపిస్తోందని ఆయన మండిపడ్డారు. లుంజల శేఖర్ మాట్లాడుతూ, రాజకీయ నాయకుల ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. ?గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉగాది పండుగను పురస్కరించుకుని, తాడేపల్లిలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా, పెద్ద చర్చకు దారితీశాయని గుర్తు చేశారు. అప్పట్లో తెలుగుదేశం పార్టీ నేతలు సదరు వేడుకలను ఉద్దేశించి, తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారని, దేవుళ్ల ప్రతిమలతో భారీ సెట్టింగులు వేసి ఆడంబరాలకు పోతున్నారని, ప్రజా ధనాన్ని వృథా చేస్తున్నారని ఎద్దేవా చేశారని ఆయన పేర్కొన్నారు. అసలు అవి పూజలా లేక సినిమా షూటింగులా అంటూ, నాడు పసుపు చొక్కా నాయకులు విరుచుకుపడ్డారని లుంజల శేఖర్ గుర్తు చేశారు.?అదే తీరు.. అదే ఆడంబరం, ఇప్పుడు ఏమి మారింది, ?మరి ఇప్పుడు జరుగుతున్నది ఏమిటని లుంజల శేఖర్ సూటిగా ప్రశ్నించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకల సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న హడావుడి, ఆడంబరాలు చూస్తుంటే పాత విమర్శలు గుర్తుకు రాక మానవన్నారు.చంద్రబాబు పుట్టినరోజును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వేదికలు, భారీ కటౌట్లు, లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఆడంబరమైన, సెట్టింగులు చూస్తుంటే నాడు జగన్మోహన్ రెడ్డి చేసిన పనులకు, నేడు తెలుగుదేశం శ్రేణులు చేస్తున్న పనులకు తేడా ఏముందని ఆయన నిలదీశారు. నాడు జగన్‌ది ప్రదర్శన అని విమర్శించిన వారు, నేడు బాబు కోసం చేస్తున్న ఈ హంగామాను ఏమని పిలుస్తారని ఆయన ప్రశ్నించారు.రాజకీయ పబ్బం కోసమే విమర్శలు చేయడం మానుకోవాలి. ?రాజకీయ ప్రయోజనాల కోసం ఎంతటికైనా దిగజారడం నాయకులకు అలవాటుగా మారిందని శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. నాడు జగన్ చేసిన పూజా కార్యక్రమాల సెట్టింగులను తప్పుబట్టిన వారు, నేడు బాబు పుట్టినరోజు వేడుకల కోసం వేస్తున్న సెట్టింగులను చూసి ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన నిలదీశారు. ఇది పక్కా ద్వంద్వ నీతి అని, ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని లుంజల శేఖర్ విమర్శించారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారం లేనప్పుడు మరో మాట మాట్లాడటం నాయకులకే చెల్లిందని, విమర్శించే ముందు తాము ఏం చేస్తున్నామో ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ?ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, ?గతంలో చేసిన ఆరోపణలు, నేడు చేస్తున్న ఆచరణలు పొంతన లేకుండా ఉండటంపై ప్రజల్లో,అసహనం వ్యక్తమవుతోందని శేఖర్ తెలిపారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, నాయకుల ప్రవర్తనలో మార్పు రాకపోతే విశ్వసనీయత కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సెట్టింగుల పేరుతో నాడు విమర్శలు చేసిన నోర్లే, నేడు భారీ సెట్టింగుల మధ్య వేడుకలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని, ప్రజలను పిచ్చివాళ్లను చేయొద్దని లుంజల శేఖర్ హెచ్చరించారు.రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం చేసే ఇలాంటి డ్రామాలను, ప్రజలు అసహ్యించుకుంటున్నారని, ఇప్పటికైనా పార్టీలు తమ తీరు మార్చుకోవాలని లుంజల శేఖర్ డిమాండ్ చేశారు.

## నారా లోకేష్‌కు ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి శుభాకాంక్షలు



మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 17 ( ప్రజా ప్రతిభ)

తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబును మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో లోకేష్‌ను కలిసిన కందుల, ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్తె భవ్య నందిని కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. లోకేష్ నాయకత్వాన్ని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనలో ఎన్ని అవరోధాలు ఎదురైనా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో 'గేమ్ ఛేంజర్'గా నిలిచిందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఆయన ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధి ద్వారా ఆపదలో ఉన్న అనేక కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. లోకేష్ తీసుకువస్తున్న సంస్కరణలతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## హిజ్రాలకు కౌన్సిలింగ్ ఇచ్చిన గిద్దలూరు పోలీసులు




మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 17, (ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా,ఇంచార్జ్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణంలో,హిజ్రాలకు పోలీసులు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. పట్టణంలో ఇటీవలి కాలంలో కొన్ని ప్రాంతాల్లో హిజ్రాల ప్రవర్తనపై,స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా అర్బన్ సీఐ సురేష్, రూరల్ సీఐ రామకోటయ్య ఆధ్వర్యంలో హిజ్రాలను సమావేశపరచి, చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేయడం, బలవంతపు డిమాండ్లు చేయడం వంటి చర్యలు చట్ట విరుద్ధమని స్పష్టంగా హెచ్చరించారు. ఇలాంటి చర్యలు కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేయడం తప్పదని తెలిపారు.పోలీసులు పేర్కొన్నదేమిటంటే, సమాజంలో ప్రతి ఒక్కరికీ గౌరవంగా జీవించే హక్కు ఉందని, అదే విధంగా ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రవర్తించడం బాధ్యతగా భావించాలన్నారు. హిజ్రాలు కూడా సమాజంలో భాగమని, పరస్పర గౌరవంతో జీవించడం ద్వారా మంచి వాతావరణం ఏర్పడుతుందని సూచించారు.అదే సమయంలో హిజ్రాలు ఎదుర్కొంటున్న సమస్యలు, జీవన పరిస్థితులపై కూడా పోలీసులు విచారణ జరిపి, అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చట్టాన్ని పాటిస్తూ జీవనం సాగిస్తే పోలీసుల నుంచి పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా పట్టణంలో శాంతి భద్రతలు కాపాడడమే లక్ష్యమని పోలీసులు స్పష్టం చేశారు.స్థానికులు కూడా చట్టాన్ని గౌరవిస్తూ సహకరించాలని కోరారు.

## పేదల భూములపై కబ్జా కోరలు

### - మార్కాపురంలో రూ. 20 కోట్ల విలువైన భూమి ఆక్రమణపై ఇమ్మడి కాశీనాథ్ ఆగ్రహం



మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు ఏప్రిల్ 17 ( ప్రజా ప్రతిభ)

మార్కాపురం పట్టణంలోని అల్లూరి పోలేరమ్మ దేవస్థానం వెనుక ఉన్న సుమారు 240 కుటుంబాలకు చెందిన 12 ఎకరాల విలువైన భూమిని అక్రమంగా ఆక్రమించడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండించింది. బాధితుల ఫిర్యాదు మేరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ శుక్రవారం కబ్జాకు గురైన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు.కబ్జాదారులు తొలగించిన హద్దు రాళ్లను బాధితుల సమక్షంలో ఆయన తిరిగి పాతారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.ఎంతో పోరాటం చేసి మార్కాపురం జిల్లాను సాధించుకుంటే, జిల్లా ఏర్పడిన నాటి నుండి భూ కబ్జాలు పెరిగిపోవడం దురదృష్టకరం. సామాన్య ప్రజలు కష్టపడి సంపాదించుకున్న ఆస్తులను కొందరు అక్రమార్కులు కబళించాలని చూడటం దారుణం.ప్రస్తుతం కబ్జాకు గురైన 12 ఎకరాల భూమి విలువ సుమారు రూ. 20 కోట్లకు పైగానే ఉంటుంది. పేదల భూములపై కన్నేస్తే సహించేది లేదు.సంబంధిత రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలి. కబ్జాదారులు తమ పద్ధతి మార్చుకోకపోతే ప్రజల తిరుగుబాటును చవిచూడాల్సి వస్తుంది.ఈ కార్యక్రమంలో మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ దేవస్థాన కమిటీ సభ్యులు విజయరావు నరసింహరావు, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, కంబం వెంకట రమణ, బట్టగిరి మురళీధర్ రెడ్డి, సున్నం కోటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే సంఘీభావంగా టీడీపీ నాయకులు మయూరి ఖాసీమ్, సత్యం రెడ్డి, తడికమల్ల బాల సుబ్బారావు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ హాస్పిటల్‌కు కూలింగ్ వాటర్ ఫ్రిజ్ విరాళం



మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 17,(ప్రజా ప్రతిభ):

మార్కాపురం జిల్లా,గిద్దలూరు పట్టణ గవర్నమెంట్ హాస్పిటల్ లో సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన బీజేపీ నాయకులు, రోగులకు ఉపశమనం కలిగించే కార్యక్రమాన్ని చేపట్టారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో హాస్పిటల్ కు వచ్చే పేషెంట్లు, వారి సహాయకులు చల్లని తాగునీరు అందుకునేలా కూలింగ్ వాటర్ ఫ్రిజ్ ను విరాళంగా అందజేశారు.యువ బీజేపీ నాయకుడు దప్పిలి వినోద్ కుమార్ రెడ్డి తన తండ్రి దప్పిలి ప్రసాద రెడ్డి జ్ఞాపకార్థం ఈ ఫ్రిజ్ ను అందించడం విశేషం. ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమం నిర్వహించడం పట్ల స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.ఈ ఫ్రిజ్ ను ముత్తుముళ్ళ కృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. హాస్పిటల్ లో రోజువారీగా వందల సంఖ్యలో రోగులు రాకపోకలు సాగిస్తుండటంతో చల్లని నీటి సౌకర్యం కల్పించడం వారికి ఎంతో ఉపశమనంగా మారనుంది. ముఖ్యంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ కాలంలో ఈ సదుపాయం అవసరం మరింత పెరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు భవనాషి వెంకట రామాంజనేయులు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరచక్రము, మార్కెట్ యార్డ్ బోర్డు సభ్యుడు బాదుల్లా, సంతోష్ కుమార్, మునగ నూరి రామకృష్ణ, రాచర్ల మండల బీజేపీ జనరల్ సెక్రటరీ ధనలక్ష్మి, హాస్పిటల్ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడంలో రాజకీయ నాయకులు ముందుకు రావడం సమాజానికి మంచిదని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు.

## పర్యాటక అభివృద్ధికి నిధుల వినియోగం




నంద్యాల, ఏప్రిల్ 16, (ప్రజా ప్రతిభ )

జిల్లాలో ప్రకృతి పర్యాటక అభివృద్ధికి సంస్థల సామాజిక బాధ్యత నిధులను వినియోగించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో అటవీ శాఖ అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లా ఎస్పీ సునీల్ షెరాణ్ తదితరులు పాల్గొన్నారు.ప్రకృతి పర్యాటకం అభివృద్ధి వల్ల పర్యాటకుల రాక పెరుగుతుందని పేర్కొన్న కలెక్టర్, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అటవీ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుని ఆక్రమణలపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. వెదురు ప్రాజెక్ట్ అమలుకు ఉద్యాన శాఖతో సమన్వయం చేయాలని తెలిపారు.అటవీ తనిఖీ కేంద్రాలను పోలీసు నియంత్రణ గదితో అనుసంధానం చేసి భద్రత పెంచాలని, రిజర్వ్ అటవీ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. శ్రీశైలం ప్రాంతంలో రహదారి, వాహన నిలుపుదల సదుపాయాల విస్తరణపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

# ప్రతి బిడ్డకు విద్య.. మన అందరి బాధ్యత

## - ప్రభుత్వ బడి - చదువుల గుడి : ప్రధానోపాధ్యాయురాలు కౌసల్యా బాయి




నందికొట్కూరు, ఏప్రిల్ 17, (ప్రజా ప్రతిభ):


ప్రతి బిడ్డకు విద్య మన అందరి బాధ్యత అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య బాయి అన్నారు. 2026-2027 విద్యా సంవత్సరానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 17 నుండి 23 వరకు ఏర్పాటు చేసిన"బడి పిలుస్తోంది" "విద్యార్థుల ఎన్రోల్మెంట్ డ్రైవ్"ను శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక బైరెడ్డి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోట (బాలురు) ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చేపట్టారు. ఇందులో భాగంగా బైరెడ్డి నగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న 20 మంది 5 వ తరగతి విద్యార్థులను 6 వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరాల్సిందిగా వారిని చైతన్య పరిచి ప్రోత్సహించారు.పాఠశాల ముగిసిన అనంతరం మధ్యాహ్నం కాలనీలోని విద్యార్థుల గృహాలు సందర్శించి తల్లి, తండ్రులతో చర్చించి వారి పిల్లలను ఉన్నత పాఠశాలలో చేర్పించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కౌసల్యా బాయి మాట్లాడుతూ ప్రభుత్వ బడి చదువుల గుడి అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనాన్ని, విద్యార్థుల అభివృద్ధి కి ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను అలాగే పాఠశాలలో చేపడుతున్న కార్యక్రమాల ను గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో పాఠశాల ప్రథమ సహాయకులు సాలమ్మ , ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రామిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మద్దిలేటి, ఉపాధ్యాయులు శివ కుమార్ రాజు, హరి, ఆశీర్వాదమ్మ, విజయ వాణి, రూపా వాణి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములను కబ్జాలకు గురికాకుండా చూడండి

## - ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాంకు ఎమ్మార్పీఎస్ నేతలు వినతి

గొలుగొండ ,ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ )

షెడ్యూల్డ్ కులాల భూములను అక్రమంగా ఆక్రమించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం స్పష్టం చేశారు. శుక్రవారం విశాఖపట్నంలో పలువురు దళిత నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా జై భీమ్ రావు భారత్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నేతల నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ మారుడి పూడి సత్తిబాబు (సతీష్) మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిందాడ కొండలరావు కమిషన్ సభ్యుల దృష్టికి పలు అంశాలను తీసుకువచ్చారు.?ముఖ్యంగా అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, కస్మి పంచాయతీ పరిధిలో ఉన్న దళితులకు చెందిన ఈనాం భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేశారని, దీనివల్ల స్థానిక దళితులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని వారు వివరించారు. ఈ కబ్జాదారులపై తక్షణమే విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.నాయకులు వివరించిన సమస్యలపై రావాడ సీతారాం సానుకూలంగా స్పందించారు. ఈనాం భూముల కబ్జాపై తగు విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. దళితుల హక్కుల రక్షణకు కమిషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



# కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన కూటమి నాయకులు







బుచ్చయ్యపేట, ఏప్రిల్ 17, ప్రజా ప్రతిభ.

చోడవరం నియోజవర్గం బుచ్చయ్యపేట మండలంలో గల కొన్నెంపూడి గ్రామంలో ప్రతిష్టాత్మకమైన కేంద్రం ప్రభుత్వ సంస్థ అయిన కృషి విజ్ఞాన కేంద్రాన్ని శుక్రవారం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్, చోడవరం బిజెపి ఇంచార్జ్ ఈర్లె శ్రీరామమూర్తి , చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం మాధవి రామ అప్పారావు, వడ్డాది టౌన్ టిడిపి అధ్యక్షులు దొండా నరేష్ పలువురు కూటమి నాయకులు రైతులతో కలిసి సందర్శించారు. 20 మండలాల్లో గల రైతులకు ఎన్నో సేవలందిస్తున్న ఈ కృషి విజ్ఞాన కేంద్రం ప్రస్తుతం పలు సమస్యలను ఎదుర్కొంటున్న క్రమంలో నేడు క్షేత్రస్థాయి పర్యటన చేసిన కూటమి నాయకులు అక్కడున్న పరిస్థితులను డైరెక్టర్ రాజకుమార్ ద్వారా తెలుసుకోవడం జరిగింది .అలాగే ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు రైతులు స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా జనసేన ఇంచార్జి రాజు మాట్లాడుతూ... కృషి విజ్ఞాన కేంద్రం అనేది మన ప్రాంతానికి ఎంతో అత్యంత ప్రతిష్టాత్మమైన సంస్థని అలాగే కేవలం వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా ఉన్న చోడవరం నియోజవర్గంలో రైతుల ప్రయోజనాలను కాపాడ్డానికి ఆర్థికంగా వారిని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి ఈ కేంద్ర యొక్క సేవలు అత్యవసరం అని ఈ క్రమంలో రాబోయే కొద్ది రోజుల్లోనే పలు కార్యక్రమాలను రూపొందించి కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఈ సంస్థకు అత్యవసరంగా కావలసిన ఒక కిలోమీటర్ రోడ్డును, చెక్ డాం ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి తీసుకెళ్లి పంచాయతీరాజ్ శాఖ ద్వారా సాంక్షన్ చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. యువతకు వ్యవసాయం గూర్చి అవగాహన,ఆసక్తి కలిగించడానికి త్వరలోనే జెన్ జి కొరకు వ్యవసాయం గూర్చి ప్రత్యేక కార్యక్రమం చేస్తామని అన్నారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ... ఒక వ్యవసాయ దారుడిగా తనకు వ్యవసాయంపై సంపూర్ణ అవగాహన ఉందని మన ప్రాంతంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఈ కేంద్ర నుంచి అన్ని రకాల సేవలను తీసుకుని వ్యవసాయాన్ని లాభ తరంగా చేయడానికి గట్టిగా కృషి చేస్తామని , అలాగే ఇక్కడ ఉన్న పలు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తారని అన్నారు. చోడవరం బిజెపి ఇంచార్జ్ ఈర్లె శ్రీరామమూర్తి మాట్లాడుతూ.. ఈ కేంద్రం ఉన్న గ్రామం తనకు స్వగ్రామం లాంటిదని ,దశాబ్దాల నుండి ఇక్కడ ఉన్న రైతులపై సంపూర్ణ అవగాహన వ్యక్తిగా ఈ కేంద్రం స్థాపన తర్వాత ఎన్నో సేవలు అందిస్తూ వస్తున్న ఇక్కడ సిబ్బందిని అభినందిస్తున్నానని , అయితే ఇంకా మెరుగైయిన సేవలు అందించవలసిన అవసరం ఉందని, ఆ క్రమంలో ఈ కేంద్రం కు కావలసిన ఎటువంటి సౌకర్యాలు అయిన స్థానిక ఎంపీ సీఎం రమేష్ దృష్టికి తీసుకువెళ్లి అనుమతులు వచ్చేటట్టుగా ప్రయత్నిస్తామని అందరం రాజకీయాలకతీతంగా కలిసి పనిచేసే రైతుల ప్రయోజనాలు కాపాడదామని అన్నారు. అలాగే ఉత్తమ రైతుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డు తీసుకున్న డొంకన అప్పలనాయుడు మాట్లాడుతూ.. రైతే దేశానికి వెన్నెముక అనేది మాటల్లో కాకుండా చేతల్లో ప్రజాప్రతినిదులు చూపించాలని, రైతులేని సమాజాన్ని ఊహించలేమని కృషి విజ్ఞాన్ కేంద్రం సేవలు గొప్పవని అన్నారు. చోడవరం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అల్లం రామ అప్పారావు మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ ద్వారా కృషి విజ్ఞాన కేంద్రం సేవలను గ్రామాల్లోకి తీసుకువెళ్లి రైతులకు అన్ని రకాలుగా తోడ్పాటును అందిస్తామని అన్నారు. సమావేశం లో ఉత్తమ సైంటిస్ట్ గా రాష్ట్ర ప్రభుత్వ అవార్డు పొందిన రాజ్ కుమార్ ని, ఉత్తమ రైతు గా రాష్ట్ర ప్రభుత్వ అవార్డు పొందిన డొంకన అప్పల నాయుడు ని ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గం వీర మహిళ అధ్యక్షురాలు శ్రీమతి నందవరపు రమాదేవి నాయుడు , బుచ్చయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు డిఎస్ నాయుడు, రావికమతం మండల పార్టీ అధ్యక్షులు మైచర్ల నాయుడు నియోజకవర్గ జనసేన పార్టీ ప్రోగ్రాం కన్వీనర్ గుండు గణేష్, బిజెపి ముఖ్య నాయకులు పడ్డాది మాజీ ఉపసర్పంచ్ దాడి సూర్య నాగేశ్వరావు, వడ్డాది పిఏసిఎస్ చైర్మన్ దొండా నరేష్ చిన్న వదిన మాజీ సర్పంచ్ గోవిందరావు వడ్డాది కస్పా కాలువ చైర్మన్ దాడి గోవింద్ మాజీ సర్పంచ్ ఆది సత్యనారాయణ పలువురు రైతులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మసీదుకు స్థలం దాతగా

# నిలిచిన హరిసర్వోత్తమరావు

- మసీదుకు 8 సెంట్ల స్థలం ఉచితంగా
- ఆళ్లగడ్డ హరిసర్వోత్తమరావు ఔదార్యం ప్రశంసనీయం
- ముస్లింల పట్ల అభిమానం



నంద్యాల బ్యూరో ఏప్రిల్ 17, ప్రజా ప్రతిభ :

పాములపాడు మండల కేంద్రంలో ఉన్న జామియా మసీదు విస్తరణ కోసం మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆళ్లగడ్డ హరిసర్వోత్తమరావు 8 సెంట్ల స్థలాన్ని ఉచితంగా దానం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.ఇప్పటికే తమ పూర్వీకులు మసీదుకు 5 సెంట్ల స్థలాన్ని అందించిన విషయం తెలిసిందే. మసీదు నిర్మాణానికి మరింత స్థలం అవసరమని ముస్లిం పెద్దలు కోరగా, ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే అవసరమైన స్థలాన్ని ఇవ్వటానికి హరిసర్వోత్తమరావు అంగీకరించారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఆ స్థలాన్ని జామియా మసీదు కమిటీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించి, శుక్రవారం సంబంధిత పత్రాలను కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, సెంటు స్థలం లక్షల్లో విలువ ఉన్నప్పటికీ ఎలాంటి ఆశలు లేకుండా ముస్లింల పట్ల అభిమానంతో స్థలం దానం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఆయన దాతృత్వాన్ని ప్రశంసించారు. అనంతరం ఆళ్లగడ్డ హరిసర్వోత్తమరావును దుశ్శాలువలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మౌలానాలు అబ్దుల్ సుబాన్, ఆరిఫ్, ఖాసిం సాహెబ్, ఖాజాముద్దీన్, ఇస్మాయిల్, అబ్దుల్ బషీర్, మాబు, నబి రసూల్, ఉస్మాన్, గౌండ అన్వర్, నవీన్ భాష, ముర్తుజావలి, వడ్ల బషీర్, జలాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఏ. యూ మన

# గర్వం అంటూ శ్రీ ప్రకాష్ విద్యార్థులు




పాయకరావుపేట ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ)

ఆంధ్ర యూనివర్సిటీ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలు విద్యార్థులు అందరూ ఎండలు సైతం లెక్కచేయకుండా మన ఏ.యూ మన గర్వం అంటూ నినాదాలు చేసినారు. ఈ నెల 18 నుండి 26 తేదీ వరకు స్పేస్ డిగ్రీ కళాశాల వారు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

## గంజాయి నిర్మూలనకై

# డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా





గొలుగొండ, ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ)

అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, నర్సీపట్నం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ , గొలుగొండ ఎస్సై రామారావు కలిసి గొలుగొండ మండలంలోని చీడిగుమ్మల, పాకలపాడు, పోలవరం, పుత్తడిగవరం పేట, ఎరకంపేట తదితర గ్రామాలలో గంజాయి నీ అరికట్టడానికి గాను డ్రోన్ శుక్రవారం ముమ్మరంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డ్రోన్ సహాయంతో బహిరంగ ప్రదేశాల్లో గంజాయి , మద్యం సేవించే వ్యక్తులు, అలాగే గంజాయి సాగు లేదా ఉత్పత్తి చేసే వారిని గుర్తించేందుకు ప్రత్యేక డ్రోన్ ఆపరేషన్ జరుపారు.ప్రజలు గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని, యువత తప్పుదారి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. గంజాయి కొనుగోలు, అమ్మకం, నిల్వ లేదా రవాణా వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలలో పాల్గొన్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.సమాజ శ్రేయస్సు కోసం ప్రజలు పోలీసులకు సహకరించి, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని ఎస్సై రామారావు కోరారు.

## వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్‌కు సహాయం..




బుచ్చయ్యపేట, ఏప్రిల్ 17, ప్రజా ప్రతిభ.

బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో వి ఎస్ ఆర్ సేవా ట్రస్ట్ సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. హెచ్‌సీజీ క్యాన్సర్ హాస్పిటల్ సీఓఓ డాక్టర్ ప్రసాద్, వి. ధనుంజయ్ సౌజన్యంతో వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ వడ్డి సత్యారావుకు 30 టీషర్ట్లు అందజేశారు.ఈ టీషర్ట్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు చేతుల మీదగా వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పీసీఎస్ఎస్ కోఆపరేటివ్ చైర్మన్ దొండా నరేష్, దొండా నానాజీ, దొండా సాయి, దూది రాజేష్, ముచ్చకర్ల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

# ముంగర్లపాలెంలో గ్రామ సభ

గొలుగొండ, ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ)




గొలుగొండ మండలం ఏటిగైరంపేట పంచాయతీ ముంగర్లపాలెం గ్రామ రెవిన్యూ లో రీసర్వే ప్రారభించుట నిమిత్తం శుక్రవారంగొలుగొండ మండల తహసీల్దార్ కాకర నూకరాజు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. సదరు గ్రామసభ నందు గ్రామ పెద్దలు ఆర్ ఎస్ డి టి కొండబాబు, వీఆర్వో .రాజుబాబు, గ్రామ సర్వేయర్ శ్యాం బాబు, గ్రామ రైతులు , గ్రామస్తులు పాల్గొన్నారు.సదరు సభ లో రీసర్వే విధివిధానాలు పట్ల గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. తదుపరి గ్రామం లో ర్యాలీ నిర్వహించారు.

# గంజాయి వద్దు బ్రో

## - మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి



నాతవరం, 17, ప్రజా ప్రతిభ

మారకద్రవ్యాలుమత్తు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై శుక్రవారం చమ్మచింత జిల్లా పరిషత్ హై స్కూల్లో నాతవరం ఎస్సై వై, తారకేశ్వరరావు విద్యార్థులకు గంజాయి వద్దు బ్రో అనే దానిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా చమ్మచింత గ్రామ పరిసర ప్రాంతాల్లో పుస్తృతంగా తనిఖీలు నిర్వహించారు అనంతరం విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో చమ్మచింత ప్రధాన ఉపాధ్యాయులు కే, శివప్రసాద్. అప్పన విజయ్, వైద్య సిబ్బంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ప్రజా ప్రతిభ
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha News
శనివారం
18 ఏప్రిల్ 2026

## బడి ఈడు పిల్లలను

# ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



**నాతవరం, ఏప్రిల్,17, ప్రజా ప్రతిభ**

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామంలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామంలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా నాతవరం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె, సత్యనారాయణ మాట్లాడుతూ, కార్పొరేట్ స్కూల్స్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చే నాణ్యమైన విద్యా బోధన, ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం మరియు రుచికరమైన మధ్యాహ్న భోజనం, అందించడం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు రెండు జతల స్కూల్ యూనిఫారమ్, షూస్, తల్లికి వందనం 15 వేల రూపాయలు ఇంకా అనేక రకాల ప్రభుత్వం అందించే పథకాలు విద్యార్థులకు అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్ తెలుగు పండిట్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రూపులమ్మ జాతర తీర్థ మహోత్సవాలు సందర్భంగా చీర సారే సమర్పణ





**ప్రత్తిపాడు/తుని, ఏప్రిల్17 (ప్రజా ప్రతిభ):**

ఏలేశ్వరం గ్రామదేవత శ్రీ రూపులమ్మ తల్లి అమ్మవారి 136వ జాగరణ మహోత్సవం సందర్భంగా సొల్లేటి నరసింహారావు,జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో భక్తుల ఆర్థిక సహకారాలతో సుమారు 100 కేజీల సారె,చీరలను అమ్మవారికి సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,సారె సమర్పకులు మాట్లాడుతూ ఈ ఏడాది రూపులమ్మ జాగరణ తీర్థ మహోత్సవం నానిశెట్టి మణికంఠ,సాయిరాం,పాబోలు వినోద్,ఆలయ ధర్మకర్తలు,భక్తుల సహాయ సహకారాలతో ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.అలాగే చాలా సంవత్సరాలు తర్వాత అమ్మవారికి చీర,సారె సమర్పించడం జరిగిందన్నారు.అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగిందన్నారు.అమ్మవారి దయ పట్టణ ప్రజల అందరిపై ఉండి ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో బాబా,రాకేష్,బద్రిష్,కిరిటి, మణికంఠ,సాయిరాం, వినోద్,చిన్న,సిరిపుడ్ కృష్ణ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జన గణన కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో గోవిందు



**గోకవరం ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ న్యూస్)**



గోకవరంలో జనగణన కార్యక్రమం నిర్వహించిన స్థానిక ఎంపీడీవో గోవిందు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా మొదటిసారిగా ప్రవేశపెట్టిన స్వీయ గణన ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం నాడు జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ అడపా భరత్ కుమార్ కు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుసుంకర శ్రీవల్లి వీరబాబుకు, జడ్పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగ రమేష్ కు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబుకు డిజిటల్ స్వీయ గణన పై అవగాహన కల్పించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.ఏ ఎస్ ఓ భవాని,కార్యాలయ ఏవో శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ తో కలిసి స్వీయ గణన ప్రక్రియ గురించి వివరించడం జరిగిందన్నారు., ప్రతి ఒక్కరూ https://se.census.gov.in పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.ఇందులో భాగంగా పంచాయతీ కార్యదర్శులు, స్వర్ణ గ్రామ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది మీ సచివాలయ పరిధిలో ఉన్న ప్రజా నాయకులకు ప్రజలకు స్వీయ గణనపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా స్వీయ గణనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, ఖచ్చితమైన మరియు సమగ్రమైన జనగణన నిర్వహణకు దోహదం చేయడం ప్రధాన లక్ష్యమని గోవిందు తెలిపారు.

## ఉద్దండపురంలో అంగరంగ వైభవంగా

# మరిడిమాంబ జాతర మహోత్సవం

**- మరిడిమాంబను దర్శించుకున్న నేతలు..**
**కొప్పిశెట్టి వెంకటేష్, గెడ్డం బుజ్జి, తోట నగేష్, గింజల లక్ష్మణరావు, రామకుమారి, వైబోయిన రమణ, దార్ల కృష్ణ, కురం దాసు నూకరాజు**









**నక్కపల్లి, ఏప్రిల్ 17, (ప్రజా ప్రతిభ)**

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో గ్రంధా అమావాస్య పురస్కరించుకుని మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేనంతగా భక్తులు పోటెత్తారు. అమ్మవారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్, పొడగట్ల రమణ తో పాటు కమిటీ సభ్యులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. భక్తులందరూ క్యూలైన్ల ద్వారా అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరికీ ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

### పలువురు నేతల హాజరు

మరిడిమాంబ జాతర మహోత్సవానికి వివిధ పార్టీల మండల స్థాయి నాయకులు హాజరయ్యారు. పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, అన్నవరం దేవస్థానం బోర్డు డైరెక్టర్ గెడ్డం బుజ్జి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు రామకుమారి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గింజల లక్ష్మణరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కురందాసు నూకరాజు, మండల మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, మాజీ ఎంపీపీ, బొల్లం సూర్య చలపతిరావు, (బాబ్జి) గొడిచెర్ల పిఎసిఎస్ చైర్మన్ ధార్ల కృష్ణ, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.
ఆలయ చైర్మన్, సభ్యులు విచ్చేసిన నేతలకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.
అనంతరం నేతలంతా మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.
జాతర సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## ఉద్దండపురంలో వైభవంగా

# మరిడిమాంబ జాతర మహోత్సవం

**" గ్రంధా అమావాస్య సందర్భంగా**
**పోటెత్తిన భక్తజనం - ఘనంగా అన్నసంతర్పణ**







**నక్కపల్లి, ఏప్రిల్ 17, (ప్రజా ప్రతిభ) :**

మండలంలో ఉద్దండపురం గ్రామంలో గ్రంధా అమావాస్య పురస్కరించుకుని నిర్వహించిన శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం కన్నులపండువగా సాగింది. ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేనంతగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండి, భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ పొడగట్ల రమణ నేతృత్వంలో కమిటీ సభ్యులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. భక్తులందరూ క్రమశిక్షణతో క్యూలైన్ల ద్వారా అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు నిర్విరామంగా దర్శనాలు కొనసాగాయి. ఆలయ ప్రాంగణం అంతా భక్తుల నామస్మరణతో మార్మోగింది. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మరిడిమాంబ జాతర మహోత్సవానికి వివిధ పార్టీల మండల స్థాయి నాయకులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శీరం నరసింహమూర్తి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు గొర్ల గోవిందరావు, జనపరెడ్డి శేషారత్నం, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు, పొడగట్ల పాపారావు, మాజీ సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, గ్రామ ఎంపీటీసీ బచ్చల రాజు, పొడగట్ల సూరిబాబు, తళ్ల భార్గవ్ తదితర నాయకులు ఈ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం... ఒక వ్యక్తి దుర్మరణం

**గోకవరంఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ న్యూస్)**

గోకవరం మండలంలోనిరంప యర్రం పాలెంశి వారుపెంట పల్లి గ్రామానికి చెందినములికి వెంకన్న అనే వ్యక్తి మృతి....గోకవరం గ్రామ శివారు లోశ్రీశ్రీ నిర్మాణంలో ఉన్న సూర్యనారాయణ గుడి,, శ్రీ సమీపము లో జరిగిన రోడ్డు ప్రమాదం. లో వ్యక్తి మృతి చెందాడు ....పెంటపల్లికి చెందిన ములికి వెంకన్న దంపతులు గోకవరం లో ఒక హోటల్లో పనిచేస్తున్నట్లు తన కూలి పని ముగించుకుని రాత్రి పెంటపల్లి కి తిరిగి వెళ్తుండగా కోరుకొండ వైపు నుంచి వస్తున్న కారు వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు వెంకన్న మృతి చెందగా భార్య నాగమణి కి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తుంది.

# మహిళా రిజర్వేషన్లపై భరత్ వ్యాఖ్యలు

## -జగన్ హయాంలో మహిళలకు పెద్దపీట

## -అభివృద్ధిని కూటమి ప్రభుత్వం అటకెక్కించింది

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ) :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ చరిత్రలో ఒక మైలురాయి అని, మహిళా అభ్యున్నతే ధ్యేయంగా గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేసిందని రాజమహేంద్రవరం మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. శుక్రవారం మార్గాని ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జగన్‌మోహన్ రెడ్డి తన పాలనలో మహిళలకు పెద్దపీట వేశారని భరత్ కొనియాడారు. 33 లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడమే కాకుండా.. అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, సున్నా వడ్డీ రుణాల ద్వారా వేలాది కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారని గుర్తుచేశారు. నామినేటెడ్ పదవుల్లోనూ 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఆయనదేనన్నారు.ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్నా మహిళా సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. "తల్లికి వందనం" పథకంలో కోతలు విధిస్తూ లబ్ధిదారులను వంచించారని మండిపడ్డారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందకుండా ఆపడం దారుణమని ధ్వజమెత్తారు.రాజమండ్రి అభివృద్ధిని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిందని భరత్ విమర్శించారు. తాము శ్రమించి మంజూరు చేయించిన దివాన్ చెరువు ఫ్లైఓవర్ పనులను తమ ఖాతాలో వేసుకోవడం తప్ప, కొత్తగా సాధించిందేమీ లేదన్నారు. మోరంపూడి ఫ్లైఓవర్ వద్ద నేటికీ సర్వీస్ రోడ్డు లేకపోవడం ఎమ్మెల్యే వైఫల్యమేనన్నారు. రైల్వే స్టేషన్ ఆధునీకరణ, ఎయిర్ పోర్టు విస్తరణ నిధులను తానే తీసుకువచ్చానని, కానీ ప్రస్తుత పాలకులు వాటిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నియోజకవర్గంలో ఇసుక, మద్యం దోపిడీ యథేచ్ఛగా సాగుతోందని ఎద్దేవా చేశారు.నిరుద్యోగ రహిత రాజమండ్రి లక్ష్యంగా




ఈనెల 18వ తేదీ శనివారం మార్గాని ఎస్టేట్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 'మార్గాని భరత్ జాబ్ సెంటర్' ద్వారా ఏటా వేలమందికి ఉపాధి కల్పిస్తామని, ఐటీ, బ్యాంకింగ్ రంగాల్లోని దిగ్గజ సంస్థలు ఇందులో పాల్గొంటున్నాయని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు వాసంశెట్టి గంగాధరరావు, దాసి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## దేవదాయ భూముల అన్యాక్రాంతంపై విచారణ

### - దేవాలయ ఆస్తుల పరిరక్షణకు గ్రామస్థుల పోరాటం



**గోకవరం ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ న్యూస్)**

గోకవరం మండలంలోని, గుమ్మళ్ళదొడ్డి గ్రామంలోని పురాతన శ్రీ రాములవారు ఆలయానికి సంబంధించిన సుమారు 6 కోట్ల విలువచేసే 5.72 ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయని, ఫలితంగా పురాతన దేవాలయంలో స్వామివారికి ధూప, దీప నైవేద్యాలు కష్టతరంగా మారాయని గ్రామానికి చెందిన యువకులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎస్టిపి శ్రీనివాస్ తన సిబ్బందితో శుక్రవారం గ్రామస్తులు, ఫిర్యాదుదారులతో చర్చించారు. ఆలయ భూములు పరిరక్షించుటకు దేవదాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని గ్రామస్తులు కోరారు. సకాలంలో ఫిర్యాదు పరిష్కరించి, ఈ భూముల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వ్యచ్చించాలని, అధికారులు కాలయాపన చేసి ఫిర్యాదులను నిర్వీర్యం చేస్తే, గ్రామస్తులంతా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అధికారులకు తెలియజేశారు.

## ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం

## మా లక్ష్యంగా పార్కుల అభివృద్ధి

### - రూ.76,00,000 లతో ఆర్వీ నగర్

### ఉమెన్స్ పార్క్ అభివృద్ధికి శ్రీకారం

### - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ) :**

స్థానిక 43వ డివిజన్ పరిధిలోని ఆర్వీ నగర్‌లో ప్రత్యేకంగా మహిళల కోసం నిర్మించబడిన ఉమెన్స్ పార్కులో రూ. 76,00,000 లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా నిర్మించబడిన ఈ పార్క్‌కు ప్రత్యేక చరిత్ర ఉందని, చుట్టుపక్కల ప్రాంతాల మహిళలు గత ఐదు సంవత్సరాలుగా ఈ పార్క్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నారని తెలిపారు.
పార్క్ అభివృద్ధి కోసం రూ.76 లక్షల వ్యయంతో సమగ్ర సుందరీకరణ పనులు చేపడుతున్నామని వెల్లడించారు.ఈ పనుల్లో భాగంగా– కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు, గ్రిల్స్ ఏర్పాటు
– డస్ట్ అండ్ గ్రావెల్ వాకింగ్ ట్రాక్– ఓపెన్ ఆడిటోరియం విత్ ప్రొజెక్టర్– సెంట్రల్ సీటింగ్ ఏరియా– పాలీకార్బొనేట్ గ్రీన్ హౌస్ నిర్మాణం– యోగా ప్లాట్‌ఫార్మ్‌కు ఎంఎస్ రూఫ్– గ్రీనరీ కోసం డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్– చిన్నారుల ఆటపరికరాలు, ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్– పెయింటింగ్, ఆర్ట్ వర్క్, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు.వారం రోజుల్లో పనులు ప్రారంభించి, రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. పనులు పూర్తయ్యాక వాకర్స్, మహిళలు, కుటుంబాలు మరింత సౌకర్యవంతంగా ఈ పార్క్‌ను వినియోగించుకోగలరన్నారు.ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యంప్రజలకు మెరుగైన పార్కులు, వాకింగ్ ట్రాక్స్, గ్రీనరీ అందిస్తే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. ఆరోగ్యకరమైన మానవ వనరులే అభివృద్ధికి బలమైన పునాది" అని ఎమ్మెల్యే వాసు పేర్కొన్నారు. ఇప్పటికే నగరంలో 25 నుండి 30 పార్కులను అభివృద్ధి కోసం ఎంపిక చేసి ఫేజ్-1, ఫేజ్-2 పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు.అలాగే నగరంలోని ప్రతి వర్గానికీ సమాన న్యాయం చేస్తూ, ప్రతి డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

### - క్షేత్రస్థాయిలో సమీక్షించిన మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి జిల్లా పర్యటన నేపథ్యంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి క్షేత్ర స్థాయిలో పర్యటించి ఏర్పాట్లను వ్యక్తిగతంగా పరిశీలించి తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను పూర్తిస్థాయిలో విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమయపాలన పాటిస్తూ పని చేయాలని ఆదేశించారు. ప్రజల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు.ముఖ్యమంత్రి కార్యక్రమాల సలహాదారు పెందుర్తి వెంకటేష్, సభా స్థలి, ఇతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఉదయం నుంచే ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు వివిధ ప్రాంతాల్లో ఏర్పాట్లను సమీక్షిస్తూ అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు.
క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన వారిలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు , జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ , జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఆర్ఎంసీ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఒ) బృందం కూడా భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, అవసరమైన సూచనలు చేసింది.నిడదవోలు మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన మలకోడు వ్యర్థ జలాశయం పునరుద్ధరణ పనులు (5.33 ఎకరాలు) సైతం ఈ పర్యటనలో భాగంగా ప్రాధాన్యత పొందుతున్నాయి.ఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది.

## శ్రామికులతో కలసి జ్యోతుల

## నవీన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహణ

### - కష్టం విలువ తెలిసినవాడు జ్యోతుల నవీన్

### - గునిపె భరత్



**గోకవరం ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ న్యూస్)**

కష్టం విలువ తెలిసినవాడు జ్యోతుల నవీన్ అని అటువంటి నాయకుని పుట్టినరోజు శ్రామికులు కష్టజీవులు మధ్యలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. శుక్రవారం నాడు కాకినాడ జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ పుట్టినరోజు వేడుకలను గునిపె భరత్ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోకవరంలో మహిళలు, ఉపాధి కూలీలకు స్వీట్స్, ఫ్రూట్ జ్యూస్ ప్యాకెట్స్, మజ్జిగ ప్యాకెట్స్,మరియు కూలీలకు వేసవి వేడి తగలకుండా నీడ కోసం మైకా బరకాలు గునిపే భరత్ ఉపాధి కూలీలకు అందించారు..అనంతరం కేక్ కట్టింగ్ చేసిన పిమ్మట కార్మికులు అందరూ నవీన్ కు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మచ్చా మోహన్, గునిపే భీమరాజు, జక్కల చిన్ని, చీకట్ల శ్రీను, మోటపర్తి ఆనంద్, కొల్లపు చంటి, వడ్లపాటి పవన్, దంతే యేసు,నరిశెట్టి రామకృష్ణ, కడుగుల రమణ, జాం జాం బిర్యాని బుకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ,మెటీలు ఉపాధి కూలీలు, మహిళలు, పురుషులు మొదలగువారు పాల్గొన్నారు.

## వాసంశెట్టికి మార్గాని భరత్ అభినందనలు




**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ) :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సీనియర్ కార్మిక నాయకుడు వాసంశెట్టి గంగాధరరావును మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఘనంగా అభినందించారు. స్థానిక మార్గాని ఎస్టేట్స్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయనకు నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ, వాసంశెట్టి గంగాధరరావుకు నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉందని, కార్మిక రంగంలో ఆయన సేవలు విశేషమని కొనియాడారు. తన తండ్రి మార్గాని నాగేశ్వరరావుతో సమకాలికుడైన గంగాధరరావు అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర కార్యదర్శి పదవికి సిఫారసు చేసినట్లు తెలిపారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంటనే ఆమోదించి నియామక ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతానికి గంగాధరరావు సేవలను వినియోగించుకుంటామని పేర్కొన్నారు.వాసంశెట్టి గంగాధరరావు మాట్లాడుతూ, 1984 నుంచి కార్మికుల సమస్యలపై పోరాడుతూ రాజకీయాల్లో కొనసాగుతున్నానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి ఇంత ముఖ్య బాధ్యత అప్పగించినందుకు జగన్‌కు, మార్గాని భరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు లభించని గౌరవమైన పదవిని అందించిన భరత్ రామ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన అనుభవం, కార్యదక్షతను పూర్తిగా వినియోగిస్తానని, కార్యకర్తలకు ఎక్కడ సమస్య వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఇదే కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎస్.ఎం. సాదిక్ హుస్సేన్ మార్గాని భరత్ రామ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను భరత్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసి వెంకట్రావు, మార్తి లక్ష్మి, పోలు విజయలక్ష్మి, సంకిస భవానీప్రియ, రొక్కం త్రినాధ్ తదితరులు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రీ సర్వే గ్రామసభ అవగాహన సదస్సు



**ప్రత్తిపాడు/తుని, ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ ) :**

రౌతులపూడి మండలంలో ఎస్.పైడిపాల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ భూ వివాదాల శాశ్వత పరిష్కారం చూపేందుకు భూ యజమానులకు హక్కు కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టు రీ సర్వే భూ గ్రామాల్లో భూమికి సంబంధించిన తగాదాలు శాశ్వతంగా పరిష్కరించడం,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉపయోగించి భూములను కచ్చితంగా కొలవడం, ప్రతి భూ యజమాని కి బుధార్ కార్డు స్పష్టమైన రిజిస్టర్ నెంబర్లు మరియు అప్డేట్ చేసిన పాస్య పుస్తకాలు అందించడం, ప్రభుత్వ భూములను ఇతర శాఖల పరిధిలోని భూములను స్పష్టంగా గుర్తించడం, ఆధార్ తరహాలో భూమికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య రీసెర్వే పూర్తయిన తర్వాత ఆన్లైన్లో భూ రికార్డులు అప్డేట్ చేయబడతాయి.తద్వారా తప్పుడు రిజిస్ట్రేషన్ అవకాశం ఉండదు వివాదాలు ఉన్న భూములకు క్షేత్రస్థాయిలో పరిష్కారం చూపి కొత్త రికార్డులు రూపొందించడం సర్వే వల్ల కలిగే ప్రయోజనాల కొరకు గ్రామ వార్డు సర్వేయర్లు రెవెన్యూ అధికారులతో పాటు మండల సర్వేలు బాధ్యతను కలిగి ఎస్ పైడిపాల గ్రామంలో అవగాహన సదస్సు కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రీసెర్వే డిటి తేజ మండల సర్వే రాజశేఖర్ వీఆర్వో కాపారపు శ్రీరాములు గ్రామ సర్వే ప్రియాంక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాకినాడ జిల్లా పార్లమెంటరీ

## అధ్యక్షులు జ్యోతుల నవీన్ పుట్టినరోజు వేడుకలు

### - నవీన్ ప్రజా నాయకుడు....

### - టిడిపి తమ్ముళ్ళు



**గోకవరం ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ న్యూస్)**

కష్టాన్ని గుర్తించే నాయకుడు కాకినాడ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అని, పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సంక్షేమానికి నిత్యం కృషి చేసే నాయకుడు నవీన్ అని గోకవరం తెలుగు తమ్ముళ్ళు అన్నారు. జ్యోతుల నవీన్ 50 వ పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం అర్ధరాత్రి 12 గంటలకు జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మంగరౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ కన్వీనర్ పైలా శ్రీనివాసరావు ఇంటి వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి బలోపేతానికి జ్యోతుల నవీన్ చేస్తున్న కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో గుబ్బాలమ్మ ఆలయ చైర్మన్ ఆచంట రాజు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మండిగ గంగాధర్,మండల ఐడిటిపి ఛాంపియన్ మింది నరేంద్ర, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్తా చిట్టిబాబు,మేడిశెట్టి వీరబాబు ,తంటికొండ దేవస్థానం డైరెక్టర్ వల్లూరి ప్రసాద్, గున్నూరి లాజరు, పీత శ్రీను, పైల శ్రీనివాసరావు, గన్రెడ్డి సన్యాసిరావు, మోటపర్తి ఆనంద్,మంగరౌతు చందు తదితరులు పాల్గొన్నారు.

# అభిమాన నాయకుడి పుట్టినరోజును పురస్కరించుకుని పలుసేవా కార్యక్రమాలు

## ముత్యాలమ్మ అమ్మవారి అన్నసమారాధన కార్యక్రమానికి "కంబాల" విరాళం





**గోకవరం ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ న్యూస్)**

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలం నరేంద్రపురం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి అన్నసమారాధన కార్యక్రమానికివిశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 35,000 రూపాయలు విరాళం అందించారుకంబాల శ్రీనివాసరావు అందుబాటులో లేకపోవడం ఆ నగదును రాజానగరం మండల బీజేపీ అధ్యక్షులు, కంబాల శ్రీనివాసరావు ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ ఆళ్ల శివ నాగరాజు గురువారం అలయం వద్ద కమిటీ సభ్యులకు అందించారు

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి వేడుకలు...







**గోకవరం ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ న్యూస్)**

తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం వర్గం, గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ వద్దవిశ్వహిందూ ధర్మపరిరక్షణరామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు ఆదేశాల మేరకురామసేన సభ్యులు, బీజేపీ నాయకులు శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను సభ్యులు కొనియాడారుఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, తాటికొండ సురేష్, మళ్ల అదిశేషు, మండే గౌతమ్, సోషల్ మీడియా కన్వీనర్ ఆదం మణికంఠ, నెల్లి శ్రీను, మంగ రౌత్ పద్దరాజు, కేబుల్ రాజు, నండూరి దుర్గారావు, రామసేన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## తిరుపతి గోశాలకు గడ్డి సేకరణ

**- ఎమ్మెల్యే నెహ్రూ తలపెట్టిన పుణ్య కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**- పిలుపునిచ్చిన జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్**



**గోకవరం ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ న్యూస్)**

తిరుమల తిరుపతి గోశాలకు సంవత్సరం నిండా సరిపడే గడ్డిని నిల్వచేసి గోవులకు కడుపు నింపాలని ఎమ్మెల్యే , టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ఇచ్చిన పిలుపుతో జగ్గంపేట నియోజవర్గంలో తెలుగు తమ్ముళ్లు గోశాలకు సేవ చేసే కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా గోకవరం మండలంలో అడపా భరత్ కుమార్ పలు గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి గోవులకు గడ్డిని సేకరిస్తున్నారు. శుక్రవారం నాడు కృష్ణునిపాలెం గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు, రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు ఆధ్వర్యంలో సేకరించిన గడ్డిని ఆయన పరిశీలించారు. తంటికొండ గ్రామంలో గ్రామపార్టీ అధ్యక్షులు నాగం వెంకటపతి, తంటికొండ దేవస్థానం చైర్మన్ అచ్చెన్నదొర, బద్దిరెడ్డి బాబి, దాసరి సీతారామకృష్ణ, మలిరెడ్డి సిరి సహకారంతో సహకరించిన గడ్డిని, గాదెలపాలెం గ్రామంలో స్థానిక నాయకుడు భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గళ్ళ రాము ఆధ్వర్యంలో సేకరించి గడ్డిని, ఫజుల్లాబాద్ గ్రామంలో నాగం వెంకటపతి ద్వారా సేకరించిన గడ్డిని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మండిగ గంగాధర్, గోకవరం మండల టిడిపి మీడియా కోఆర్డినేటర్ కృష్ణుని పాలెం గ్రామ పార్టీ కొంగరపు రాజు, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిబ్బ నాగమణి శ్రీను, రఘు తదితరులు పాల్గొన్నారు.

**- జ్యోతుల నవీన్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం,**

**అన్నదానం చేసిన గోకవరం మండలం ఐ టీడీపీ చాంపియన్ మింది నరేంద్ర**

**గోకవరం ఏప్రిల్ 17 ( ప్రజా ప్రతిభ న్యూస్)**

తన అభిమాన నేత, ఆరాధ్య దైవంగా కొలిచే కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ 50వ పుట్టినరోజు సందర్భంగా గోకవరం మండలం ఐటిడిపి ఛాంపియన్ మింది నరేంద్ర రాజమండ్రి ధన్వంతరి వాలంటరీ బ్లడ్ డోనర్స్ లో తన రక్తాన్ని దానం చేసి 100 మంది యాచకులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా జ్యోతుల నవీన్ రాజకీయ రంగంలో దూసుకుపోతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మా యువనేత 50వ పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందులో నేను కూడా భాగస్వామ్యం నాకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన మరెన్నో ఉన్నత పదలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని నరేంద్ర తెలియజేశారు.





## జ్యోతుల నవీన్ పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ





**గోకవరం ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ న్యూస్)**

టిడిపి కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షుడు,మాజీ జడ్పీ చైర్మన్, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పుట్టినరోజును పురస్కరించుకొని గోకవరం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇలా సేవా కార్యక్రమం ద్వారా మా అభిమాన నాయకుడు జ్యోతుల నవీన్ పుట్టినరోజును జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని టిడిపి నాయకులు తెలిపారు.నియోజకవర్గ నవ వధువునకు శ్రీ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా జ్యోతుల నవీన్ ఆర్థిక భరోసా అందించడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, మండల పార్టీ అధ్యక్షులు పిల్ల అర్జున సారధి (చంటిబాబు), మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు, నియోజవర్గ మహిళ అధ్యక్షురాలు కోట సత్యవతి సూరిబాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు అల్లాడ అరుణ, మండిగ గంగాధర్, గళ్ళ రాము, ఉంగరాల గణేష్, పోసిన ప్రసాద్,పల్లెల బాబి, బత్తుల సారంగదరుడు (ఎస్ బాబు) నాగం వెంకటపతి, నలమహారాజు, దిండిరాజు,చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీని పాత విధానంలోనే కొనసాగించాలి

**- కూలీలకు సకాలంలో వేతనాలు,**

**- పనిముట్లు, సౌకర్యాలు కల్పించాలి**

**- ఎమ్మెల్సీ డా. కుంభా రవిబాబు**



**అరకులోయ, ఏప్రిల్ 17 ( ప్రజా ప్రతిభ):**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉపాధి హామీ పథకంలో అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానం గిరిజన ప్రాంతాల్లో కూలీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నదని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మారుమూల గిరిజన గ్రామాల్లో సరైన ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో కూలీలు హాజరు నమోదు చేయలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. రోజుకు రెండు సార్లు ఫోటోలు తీసి అప్లోడ్ చేయాల్సిన నిబంధన కూలీలకు భారంగా మారిందని, నెట్‌వర్క్ సమస్యల కారణంగా ఫోటోలు అప్లోడ్ కాకపోవడం వల్ల పనికి వచ్చినా హాజరు నమోదు కాకపోవడం జరుగుతోందని వివరించారు. దీంతో కూలీలు తమ వేతనాలు కోల్పోతామేమోనన్న ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా ఎండ తీవ్రత మధ్య ఈ ప్రక్రియ మరింత కష్టతరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గిరిజన ప్రాంతాల్లో ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని రద్దు చేసి, పాత హాజరు విధానాన్ని కొనసాగించాలని ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల వాస్తవ పరిస్థితులను గుర్తించి, సాంకేతిక సమస్యలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించడంతో పాటు, పని ప్రదేశాల్లో అవసరమైన పనిముట్లు, తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీల దినసరి వేతనాన్ని రూ.600కు పెంచాలని, మేట్లకు కూడా జీతాలు ఇవ్వాలని ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు కోరారు.

## షార్ట్ షర్క్యూట్‌తో దుకాణం దగ్ధం



**డుంబ్రిగుడ, న్యూస్ : అరకు లోయ, ఏప్రిల్ 17 ( ప్రజా ప్రతిభ):**

మండలంలోని కించుమండలో విద్యుత్తు షార్ట్ షర్క్యూట్‌తో ఎలక్ట్రికల్ దుకాణం దగ్ధమయ్యింది ఆ గ్రామానికి చెందిన సాకేరి అర్జున్ అనే గిరిజనుడు ఎలక్ట్రికల్ దుకాణంతోపాటు సౌండ్ సిస్టంలను నడుపుతున్నారు. బాధిత గిరిజనుడు భోజనం చేసే క్రమంలో దుకాణాన్ని మూసి ఇంటికెళ్లారు. భోజనం అనంతరం దుకాణం తెరుచుకునే క్రమంలో ఒక్కసారిగా మంటలు చేలరేగాయి భయందోళనకు గురైన ఆయన పరుగులు తీసి జిల్లా కేంద్రంలోని పాడేరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులో తీసుకొచ్చారు సుమారు రూ.2లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు.

## సింగర్భ గ్రామంలో మంచినీటి కొరత





**అనంతగిరి, న్యూస్ :అరకులోయ, ఏప్రిల్ 17 ( ప్రజా ప్రతిభ )**

అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కొండిబ పంచాయతీ సింగర్భ గ్రామం లో గత మూడు రోజుల నుండి మంచినీరు లేక తీవ్ర ఇబందులు పడుతునారు.స్పెషల్ ఆఫీసార్ పాలన ఉండంతో ఎవరిని అడగాలో తేలిక గ్రామస్తులే శ్రమాధానంతో కరెంట్ బోర్ ను రిపేర్ చేసుకుంటున్నారు.పంచాయతీ లో ఉన్న 24 గ్రామ లను దృష్టిలో పెట్టుకొని పంచాయతీ అధికారులు పర్యవేక్షణ చెసి మంచినీటి సమస్య లపై ద్రుష్టి సారించాలని పంచాయతీ ప్రజలు వేడుకుంటున్నారు.అసలే వేసవి కాలం వెండతిప్ర ఎక్కువగా ఉండంతో ఇలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్య తీసుకోవలసిన అవసరం పంచాయతీ అధికారులకు ఎంతైనా ఉందన్నారు.మంచినీటి సమస్య పై పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించే దిశగా ఎలాలని గ్రామస్తులు కోరారు. లేని యెడల మండల మరియు జిల్లా అధికారులను సంప్రదిచవలసి ఉంటుందని పంచాయతీ ప్రజలు హెచ్చరించారు.

## నిశాని గ్రామ దేవత పెద్దవేట సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్

**- విశ్వ విజేత గా అరకులోయ మండలం చినలబుడు.**



**డుంబ్రిగుడ, న్యూస్ : అరకులోయ, ఏప్రిల్ 17(ప్రజాప్రతిభ ):**

మండలంలోని కురిడి పంచాయితీ పిత్తమరిగుడలో నిశాని గ్రామ దేవత పెద్దవేట పండుగ సందర్భంగా నిర్వహించిన మెగాక్రికెట్ టోర్నమెంట్లో 16 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ పోరులో అరకులోయ మండలం చినలబుడు గ్రామం జట్టు గెలుపొందింది. విన్నర్ జట్టుకు 13వేల నగదుతో పాటు సీల్డ్ మెమొంటో బహుకరించారు. టోర్నమెంట్ను నిర్వహిస్తున్న పిత్తమరిగుడ రన్నర్ జట్టు గా నిలిచింది 10వేల నగదుతో పాటు మెమొంటో అందజేశారు. ఈసందర్భంగా ఫైనల్ మ్యాచ్ కు నియోజకవర్గ వైసీపీ యూత్ నాయకులు మొశ్య రంజిత్ కుమార్ పాల్గొని ఇరు జట్లుకు శు భాకాంక్షలు తెలిపారు. గిరిజన క్రీడాకారులు క్రీడలపాట్ల ఆసక్తి కనపరచాలని అన్నారు. ఈసందర్భంగా టోర్నమెంట్లో లొక్కొయి జీనబందు, గడ్డంగీ రఘు, వంతల జోయో, గిడ్డంగి ముకుంద్, లోకోయి సతీష్ కుమార్, చిరంజీవి మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

# మజ్జివలసలో హైడ్రో పవర్ ప్రాజెక్టు సర్వే అడ్డగింత

### - అక్రమ వ్యక్తులపై విచారణ జరపాలి

### - మసాడా ఈశ్వరరావు

హుకుంపేట,న్యూస్ :అరకులోయ,ఏప్రిల్ 17( ప్రజా ప్రతిభ ):

అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం మజ్జివలస పరిసర ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సర్వే పేరుతో అక్రమంగా చొరబడిన వ్యక్తులను గ్రామస్తులు అడ్డుకున్న ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. 'సర్వే ఆఫ్ ఇండియా' ప్రతినిధులమని చెప్పుకుంటూ ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా సర్వే చేస్తున్న ఐదుగురు వ్యక్తులను గ్రామస్తులు పట్టుకున్నారు.

సంఘటన స్థలానికి పరిశీలించిన అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం:

ఈ విషయం తెలుసుకున్న అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం (స్టే ) జిల్లా అధ్యక్షులు మసాడా ఈశ్వరరావు, తక్షణమే మజ్జివలస గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న ఆయన, అక్కడి నుండే జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ తిరుమణి పూజ కి చరవాణి (ఫోన్ ) ద్వారా పరిస్థితిని వివరించారు.

**జాయింట్ కలెక్టర్ కి ఫిర్యాదు:**

గత రెండు నెలల క్రితం కలెక్టర్ "ప్రాజెక్టు సర్వే కోసం ఎవరు వచ్చినా స్థానిక యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలని" స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ఈశ్వరరావు జె.సి. దృష్టికి తీసుకువెళ్లారు. ఎటువంటి అధికారిక పత్రాలు లేకుండా గిరిజన గ్రామాల్లోకి చొరబడటం చట్టవిరుద్ధమని ఆయన పేర్కొన్నారు. దీనిపై జె.సి. సానుకూలంగా స్పందిస్తూ.. అక్రమంగా సర్వేకు వచ్చిన వారిపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**అధికారుల హామీ:**

ఘటనా స్థలానికి చేరుకున్న హుకుంపేట తహశీల్దార్ మరియు పోలీస్ అధికారులు గ్రామస్తులతో చర్చలు జరిపారు. అక్రమంగా వచ్చిన వ్యక్తులపై విచారణ జరుపుతామని హామీ ఇవ్వడంతో,




గ్రామస్తులు ఆ వ్యక్తులను పోలీసులకు అప్పగించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని, గిరిజన గ్రామాల్లోకి అపరిచితులు రాకుండా గట్టి నిఘా ఉంచాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో అఖిల భారత ఉద్యోగ సంఘం జాయింట్ సెక్రెటరీ కూడా ఈశ్వరరావు ,ప్రతినిధులు మరియు మజ్జివలస గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు..

## పాటూరు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



శృంగవరపుకోట, ఏప్రిల్ 17.(ప్రజా ప్రతిభ -ఎం రమణ)

వేపాడ, మండల పరిధిలోని పాటూరు ఎంపీపీ పాఠశాలను శుక్రవారం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని' ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసిన ఎమ్మెల్యే, నాణ్యత విషయంలో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ముచ్చటిస్తూ.. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం మెనూ ప్రకారం అందుతుందా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. డొక్కా సీతమ్మ వంటి మహోన్నత వ్యక్తి పేరుతో నిర్వహిస్తున్న ఈ పథకంలో ఎక్కడా ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. వంట గది పరిసరాలను నిరంతరం శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు రుచికరమైన, శుభ్రమైన భోజనాన్ని సకాలంలో అందించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులను మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు. నాణ్యత విషయంలో ఏవైనా ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణమూర్తి, మాజీ సర్పంచి కోట్యాడ వెంకట లక్ష్మి, ఎంపీటీసీ ద్వారపూడి మంగమ్మ, మాజీ సర్పంచ్ జామి అప్పల నాయుడు, కొట్యడ సత్య సాధు అప్పలనాయుడు ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, పి ఏ సి స్ డైరెక్టర్ గుంటుపల్లి దేముడు నాయుడు, ఏ ఎం సి డైరెక్టర్ పుట్టా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మీ, ఖాసాపేట సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, నీరుజోగి అమ్మతల్లి నాయుడు, స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కొండపోరంబోకు భూమి ఆక్రమణలు, పెదచెరువు లో అక్రమ మట్టి తవ్వకాలు నిలిపివేయాలని జనసేన డిమాండ్






శృంగవరపుకోట,ఏప్రిల్ 17.( ప్రజా ప్రతిభ -ఎం. రమణ)

కొత్తవలస మండలం దెందేరు రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న కొండపోరంబొకు భూముల ఆక్రమణలు మరియు పెదచెరువులో అక్రమ మట్టి తవ్వకాలుపై జనసేన పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏస్.కోట నియోజకవర్గ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు, మల్లువలస శ్రీను, దెందేరు గ్రామస్థులు కలిసి శుక్రవారం కొత్తవలస తహసీల్దార్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సమస్యను గమనించి, తక్షణమే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దెందేరు గ్రామంలో ప్రభుత్వ భూములు అయిన కొండపోరంబొకు భూములను కొందరు అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.- పెదచెరువులో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాల వల్ల పర్యావరణానికి, భూగర్భ జలాలకు, గ్రామ ప్రజల జీవన విధానానికి తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.- సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు.- ప్రభుత్వ భూములను రక్షించడం అధికారుల బాధ్యత అని, ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే జనసేన పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. గ్రామ ప్రజల ప్రయోజనాల కోసం జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో:గ్రామస్థులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాంకేతికతతోనే మహిళా సాధికారత సాధ్యం

### - ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

### - ఎల్.కోటలో 201 మంది వీఓఏలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

### - పీఎంఈజీపీ పథకం కింద ఆటో యూనిట్ మంజూరు






శృంగవరపుకోట ఏప్రిల్ 17.(ప్రజా ప్రతిభ- ఎం. రమణ)

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్న వీఓఏలు (గ్రామ సంఘ సహాయకులు) సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎల్.కోట మండల కేంద్రంలోని వెలుగు సమాఖ్య భవనంలో ఐదు మండలాలకు చెందిన వీఓఏలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ గారితో కలిసి ఆమె ఈ పంపిణీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 201 మంది వీఓఏలకు ఒక్కొక్కరికి ?28,500 విలువైన సెల్ ఫోన్లను అందజేసినట్లు తెలిపారు. విధి నిర్వహణలో పారదర్శకత, వేగం పెంచేందుకు ఈ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం, పీఎంఈజీపీ పథకం ద్వారా ఎల్.కోట మండలం ఖసాపేట గ్రామానికి చెందిన సమ్మాంగి మరిడయ్యకు ?3,39,000 విలువైన ఆటో యూనిట్‌ను అందజేశారు. ఈ యూనిట్‌పై ప్రభుత్వం ?1,05,000 భారీ రాయితీ కల్పించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందుంటుందని, రాయితీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, పి ఏ సి స్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ, ఏ ఎం సి చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణమూర్తి, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, పి ఏ సి స్ డైరెక్టర్ గుంటుపల్లి దేముడు నాయుడు, ఏ ఎం సి డైరెక్టర్ పుట్టా శ్రీనివాసరావు, ఖాసాపేట సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, యూనిట్ ఇంచార్జ్ గొంప దుర్గా ఉమేష్, స్థానిక నాయకులు, ఐదు మండలాల ఏ పి ఎం, సీసీ లు వివిధ శాఖల అధికారులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమాదేవి కాలనీలో ప్రభుత్వ భూమి ఆక్రమణ, అక్రమ కట్టడాలు స్పందించని ప్రభుత్వ రెవెన్యూ యంత్రాంగం





శృంగవరపుకోట, ఏప్రిల్ 17.(ప్రజా ప్రతిభ- ఎం. రమణ)

కొత్తవలస మండలంలోని అద్దెన్నపాలెం రెవెన్యూ విలేజ్ లో కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబరు 156 లో ప్రభుత్వ భూమి అక్రమంగా ఆక్రమణ చేసి, భూమిని చదును చేస్తున్నారు, వేరొక ప్రాంతాలలో నిర్మాణాలు చేస్తున్నారని, కానీ వీటిపై రెవెన్యూ వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు వాపోతున్నారు ఇప్పటికైనా కొత్తవలస తాసిల్దార్ వారు చర్యలు తీసుకొని ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోమని,ప్రభుత్వ భూమిని కాపాడమని ప్రజలు కోరుచున్నారు

## అట్టకెక్కిన పారిశుద్ధ్యం..ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిన కొండిబ గ్రామం





అనంతగిరి, న్యూస్ :అరకులోయ ఏప్రిల్ 17 ( ప్రజా ప్రతిభ )

అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కొండిబ గ్రామ పంచాయతీ లో పారిశుధ్య లోపం,పొంచి ఉన్న అంటూ వ్యాధులు,పట్టించుకోని పంచాయతీ అధికారులు,పేరుకే పారిశుద్యం ప్లాస్టిక్ వ్యర్దాలతో కుప్పలు తిప్పులుగా దర్శనమిస్తున్నాయి.పచ్చని పల్లెటూరులో పచ్చని చెట్లు తక్కువ !!! ఊరు మధ్యలో ప్లాస్టిక్ వ్యర్దాలు ఎక్కువ !!! చెత్తలేని గ్రామాలుగా చేయాలనీ బోర్డులు పెట్టడం జరిగింది.కానీ బోర్డులకే పరిమితం,అనడానికి కొండిబ గ్రామం లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్దాలే దీనికి నిదర్శనం,ప్రతి గ్రామం లో స్వచ్ఛభారత్ చేస్తున్నట్టు ప్రతి మూడో శనివారం ఫొటోలకి పోజులు ఇస్తూ ఆన్ లైన్ లో అప్లోడ్ చేస్తున్నారు,కానీ స్వచ్ఛభారత్ జరగడం లేదు,ప్రజల ఆరోగ్యం పట్ల పారిశుధ్య కార్మికులకు గాని ఆరోగ్య సిబ్బందికి గాని మాకెందుకు అన్న ధోరణిలో ప్రభుత్వ ఉద్యోగుల పనితిరు తేట తెల్లమౌతూ ఉంది. తూ !! తూ !! మంత్రంగా బ్లీచింగ్ పౌడర్,పేరున సున్నం చల్లుతూ ! మ !! మా !! అని అనిపిస్తున్నారు.అధికారులు ప్లాస్టిక్ నివారణలో వెనకడుగు వేస్తున్నారని పంచాయతీ ప్రజలు గుసగుసలాడుతున్నారు.ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పంచాయతీ మరియు ఆరోగ్య శాఖ అధికారులు పర్యటించి ప్రజాల ఆరోగ్యం పై ద్రుష్టి సారించాలని పలువురు స్థానికులు వాపోతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలి

### - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట, ఏప్రిల్ 17.(ప్రజా ప్రతిభ- ఎం. రమణ )

ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కార్యకర్తలు వారధిలా పనిచేయాలని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎల్.కోట మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో ఆమె కేడర్ మీటింగ్ నిర్వహించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.

## ఘనంగా ప్రజా దర్బార్.. ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట, ఏప్రిల్ 17.(ప్రజాప్రతిభ -ఎం.రమణ)

ప్రజల ముంగిటకే పాలనను తీసుకువెళ్లి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు. శుక్రవారం వేపాడ మండలం పాటూరు గ్రామంలోని పాత పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన ప్రజల నుంచి ఆమె స్వయంగా అర్జీలను స్వీకరించి, వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 180 ఫిర్యాదులు అందాయి. ఇందులో అత్యధికంగా పెన్షన్లకు సంబంధించి 109 వినతులు రాగా, గృహ నిర్మాణ రంగం (హౌసింగ్)పై 38 ఫిర్యాదులు, రెవెన్యూ సమస్యలపై 31 వినతులు అందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు, అర్హత ఉండి కూడా పథకాలు అందని వారి వివరాలను ఆమె ప్రత్యేకంగా సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ.. అధికారులు అందిన ప్రతి అర్జీని వెంటనే పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారమయ్యే వరకు తాను పర్యవేక్షిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణమూర్తి, మాజీ సర్పంచి కోట్యాడ వెంకట లక్ష్మి, ఎంపీటీసీ ద్వారపూడి మంగమ్మ, మాజీ సర్పంచ్ జామి అప్పల నాయుడు, కొట్యడ సత్య సాధు అప్పలనాయుడు ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, పి సి ఏ స్ డైరెక్టర్ గుంటుపల్లి దేముడు నాయుడు, ఏ ఎం సి డైరెక్టర్ పుట్టా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మీ, ఖాసాపేటమాజీ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, నీరుజోగి అమ్మతల్లి నాయుడు, స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్



**శృంగవరపుకోట ఏప్రిల్ 17. ( ప్రజా ప్రతిభ -ఎం.రమణ )**

కొత్తవలస మండలం చింతలదిమ్మ వద్ద నున్న సెంచూరియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు స్పీచ్ లు మరియు వివిధ రకాల నృత్య ప్రదర్శనలతో అలరించారు.

కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ బగాది రమణ మరియు కరస్పాండెంట్ పైడి ప్రసాద్ లు పాల్గొని చిన్నారులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ఇచ్చి అభినందనలు తెలియజేసారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి ఎదిగే కొద్ది సహనం క్రమశిక్షణ కలిగి ఉండాలని చదువు లో ప్రగతి సాధించాలని ఈ యొక్క కార్యక్రమం ద్వారా విద్యార్థులకు తెలియజేశారు

## జగన్ నాయకత్వంలో సేవలందించిన సర్పంచులకు ఘన సన్మానం



**పరవాడ ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ):**

ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సర్పంచులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సబ్బవరం మండలంలో శుక్రవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు పెందుర్తి నియోజకవర్గంలోని చెందిన సర్పంచులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గ్రామ స్థాయిలో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేసిన సర్పంచులను అభినందించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ వైసిపి రాష్ట్ర కార్యదర్శి మాడుగుల నియోజవర్గం పరిశీలికలు పైల శ్రీనివాసరావు పరవాడ జెడ్పిటిసి పిఎస్ రాజు ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కూండ్రపు కృష్ణంనాయుడు హాజరయ్యారు. వారు సర్పంచులనుసత్కరించి శాలువాలతో ఘనంగా అభినందనలు తెలిపారు. పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య ను ఐదేళ్ల పదవి కాలం పూర్తి చేసుకొని సందర్భంగా ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కూండ్రపు కృష్ణం నాయుడు పరవాడ మండలం నాయుడుపాలెం వైసీపీ నాయకులు దాదా నాయుడు యమహా నాయుడు బండారు శ్రావణ్ కుమార్ మాజీ వైస్ ప్రెసిడెంట్ ముత్యాలయుడు బండారి కృష్ణ బాబు సారి పెల్లి సోములు కిలపర్తి అప్పలనాయుడు కన్నూరు నేస్తాలు జెసిబి నాయుడు నూకరాజు కన్నూరు నరేష్ రాజన్న సత్యనారాయణ గ్రామ పూజారి కండక్టర్ అప్పలనాయుడు ముత్యాల మాస్టర్ మాజీ సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య సన్మాన సభలో పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని కలిసిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి





**శృంగవరపుకోట,ఏప్రిల్ 17. ( ప్రజా ప్రతిభ -ఎం.రమణ )**

విజయనగరం జిల్లా గంట్యాడ మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా నియమితులైన సందర్భంగా, శుక్రవారం ఎల్.కోట లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలో తనకు ఈ గౌరవప్రదమైన పదవిని దక్కేలా ప్రోత్సహించినందుకు ఆమె హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి దంపతులు శ్రీదేవి గారిని ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, నియోజకవర్గ అభివృద్ధికి కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆల్తూరుపాడు రిజర్వాయర్‌కు రూ. 679 కోట్లు

# మంజూరు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు..

- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ...







**వెంకటగిరి , ఏప్రిల్ 17(ప్రజా ప్రతిభ ):**

ఎన్.టి.ఆర్ తెలుగు గంగా ప్రాజెక్ట్‌లో భాగంగా డక్కిలి మండలం ఆల్తూరుపాడు గ్రామం సమీపంలో నిర్మాణంలో ఉన్న బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మిగిలిన పనుల పూర్తి కోసం రూ. 679.20 కోట్ల పరిపాలన అనుమతిని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.ఆల్తూరుపాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణంతో పాటు 3 ఓటి స్లూయిసులు, 2 ఇన్‌లెట్లు, అవుట్‌ఫాల్ రెగ్యులేటర్ పనులు ఈ అంచనాలో భాగంగా ఉంటాయని,ఇప్పటికే స్టేజ్-1 పనులు పూర్తికాగా, స్టేజ్-2 పనులకు గతంలో ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే వ్యయభారం పెరగడంతో సవరణ అంచనాలను అధికారులు సమర్పించగా, ప్రభుత్వం వాటిని పరిశీలించి తాజా అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు.చీఫ్ ఇంజనీర్ ప్రతిపాదించిన రూ. 722.80 కోట్ల సవరణ అంచనాపై పరిశీలన జరిపిన ప్రభుత్వం, ప్రస్తుతానికి రూ. 679.20 కోట్లను ఆమోదించిందని,పనుల్లో చూపిన అంచనాలు, రేట్లు సరిగ్గా ఉండాలని, డిజైన్లు సంబంధిత అధికారుల ఆమోదం పొందాలని స్పష్టం చేసింది. ఇసుక ధరలు, రవాణా ఖర్చులు తాజా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్ణయించాలని సూచించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వ్యయం “ప్రధాన మరియు మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు” ఖాతా కింద నమోదు చేయనుందని, ఈ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎన్‌టిఆర్ తెలుగు గంగా ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.ఫైనాన్స్ శాఖ అనుమతితో ఈ ఉత్తర్వులు జారీ చేయబడినట్లు అధికారులు తెలిపారని ఎమ్మెల్యే కుగొండ్ల తెలిపారు.

## ఘనంగా ఎల్లమ్మ దేవత ప్రతిష్ఠ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి



**పెద్దపంజాణి ఏప్రిల్ 17(ప్రజాప్రతిభ).**

పెద్దపంజాణి వీరప్పల్లి పంచాయతీ మారప్పల్లి గ్రామంలో ఎల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా నిర్వాహకులు గ్రామంలో 41 రోజులుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా చివరి రోజు జరిగిన అభిషేక,పూజ కార్యక్రమాల్లో పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సతీమణి రేణుకా రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెకు ఘనంగా స్వాగతం తెలియజేయడంతో పాటు పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ వెంకటప్ప, ఆది నారాయణ, హరినాథ్, మనోహర, గంగిరెడ్డి, రాజాబాబు తదితరులున్నారు.

## వీరపల్లి స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ఎంపీడీవో బాలాజీ ఆకస్మికంగా తనిఖీ



**పెద్దపంజాణి ఏప్రిల్ 17(ప్రజాప్రతిభ).**

వీరపల్లి స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ఎంపీడీవో బాలాజీ ఆకస్మికంగా తనిఖీ.రికార్డులు పరిశీలించారు. సచివాలయ సిబ్బంది కార్యాలయ విధుల నిమిత్తం బయట వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు.
ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, స్వర్ణ గ్రామ కార్యాలయ సేవలను సత్వరమే ప్రజలకు అందించాలని మనమిత్ర వాట్సాప్ ద్వారా అన్ని రకాల సర్వీసులు ప్రజలకు అందుబాటులో ఉన్న విషయాన్ని ప్రజలకు తెలియజేసి అవగాహన కలుగజేయాలని ఎంపీడీవో సూచించారు.

## పలమనేరు డివిజనల్ పంచాయతీ అధికారి రామచంద్రయ్య ఆకస్మిక తనిఖీ



**పెద్దపంజాణి ఏప్రిల్ 17(ప్రజాప్రతిభ).**

పలమనేరు డివిజనల్ పంచాయతీ అధికారి రామచంద్రయ్య ఆకస్మిక తనిఖి పెద్దపంజాణి మండలం లో లింగాపురం మరియు రాజు పల్లి పంచాయతీలలో నిర్వహించడం అయినది.ఈ కార్యక్రమంలో చెత్త సేకరణ పారిశుధ్యంలో భాగంగా ఎట్లా నిర్వహిస్తున్నారు అనే అంశము మీద గ్రామస్తులు అందరితో చర్చించడం అయినది. ఐ వి ఆర్ ఎస్ కాల్స్ గురించి వివరించడమైనది మరియు సర్వేల గురించి కూడా గ్రామస్తులతో చర్చించడమైనది.లింగాపురం గ్రామంలో సచివాలయం యొక్క రికార్డులను పరిశీలించడమైనది మరియు సచివాలయం సిబ్బందితో సమీక్ష నిర్వహించడం అయినది.

## జన గణన చాలా ముఖ్యమైన కార్యక్రమం-డిఎల్ డివో రామచంద్ర




**పెద్దపంజాణి ఏప్రిల్ 17(ప్రజాప్రతిభ).**

జాతీయ జన గణనలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీ నుండి ఏప్రిల్ 30వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఎవరికి వారు ఆన్లైన్‌ద్వారా స్వీయ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని పలమనేరు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ రామచంద్ర తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జన గణన శిక్షణా కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. మండల సెన్సెస్ అధికారి రామమూర్తి, ఎంపీడీవో బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి, మండల ఏఎస్ఓ ఆయేషా , ఫీల్ ట్రైనింగ్ అంటారు వాళ్ళని ఫీల్డ్ ట్రైనర్స్ బాలాజీ, గురు ప్రసాద్ పాల్గొన్నారు. మొదటి విడత శిక్షణా కార్యక్రమంలో భాగంగా బుధ, గురు,శుక్రవారాలలో మొదటి బ్యాచ్ కు శిక్షణా కార్యక్రమం శుక్రవారం ముగిసింది. సోమ మంగళ బుధ వారాలలో రెండవ బ్యాచ్ కు శిక్షణా కార్యక్రమం ఉంటుందని, ఎన్యు మరేటర్స్ గా ఉత్తర్వులు పొందిన ఉద్యోగులు ఎవరూ ఈ శిక్షణా కార్యక్రమానికి గైర్హాజరు కారాదని మండల సెన్సస్ అధికారి మరియు తాసిల్దార్ రామమూర్తి తెలిపారు.ప్రజలు స్వచ్ఛందంగా ఆన్లైన్ ద్వారా స్వీయ నమోదును వెబ్సైట్ లింక్ ద్వారా చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## శ్రీ సీత రాముల వారి దేవస్థాన నిర్మాణంకు 24వేలు వితరణ...

**వెంకటగిరి, ఏప్రిల్ 17(ప్రజా ప్రతిభ ):**



వెంకటగిరి పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలోని కోళ్ల ఫారం ప్రాంతం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతా రాముల వారి దేవస్థానముకు హైదరాబాద్ లో నివాసముంటున్న వెంకటగిరి ఆర్. వి. యం (1974-75 బ్యాచ్ ) పూర్వ విద్యార్థి, స్టేట్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగి, వెంకటగిరి మిత్రమండలి సమూహ అధ్యక్షులు శ్రీ దర్భా గురునాథ్ 24,000 రూపాయలు, దేవస్థాన నిర్మానమునకు తమ వంతు సహకారంగా అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు నక్కల పోలయ్య,అడపాల రాము(రాము మెస్),నర్రారవి,చెబ్రోలు రవీంద్ర గార్లు దేవస్థాన నిర్మాణ సభ్యులు పాల్గొన్నారు.

# యానాదులకు బోరు వేశారు పైపులైను మరిచారు.

### - గొంతులు ఎండుతున్న పట్టించుకోని అధికారులు.





**పలమనేర్ ఏప్రిల్ 17( ప్రజా ప్రతిభ)**

పలమనేరు రూరల్ మండలం ముసలి మడుగు వద్ద యానాదులకు త్రాగునీటి కోసం ప్రభుత్వం బోరు వేశారు కానీ దానికి పైపులేని వేయడం మరచి పోయారని శుక్రవారం వారి గోడును మీడియాకు తెలియపరిచారు. వారి తెలిపిన వివరాల మేరకు 20 సంవత్సరాల క్రితం ముసలమడుగు వద్ద ఉన్న యానాదులకు త్రాగు నీటి కోసం సత్యసాయి ట్రస్టు వారు నీళ్ల ట్యాంకు ఏర్పాటు చేశారని తెలిపారు. బోరు నుండి నీళ్ల ట్యాంకుకు పైపు కనెక్షన్ ఇచ్చారు అందులోనుండి గ్రామంలోకి వచ్చే పైపులైను ఇంతవరకు వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్ల ట్యాంక్ నుండి నీళ్లు రాక ఎన్నో ఏళ్ల నుండి తాగునీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. ట్యాంక్ నుండి నీళ్లు వస్తాయని ముందస్తు జాగ్రత్తగా గ్రామంలో పబ్లిక్ ట్యాపులు నిర్మించారని నీళ్లు రాకపోవడంతో అవి పాడైపోయాయని పేర్కొన్నారు. గ్రామంలో వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భవతులు, బాలింతలు త్రాగడానికి నీళ్లు లేక పడుతున్న బాధలను చూసి తట్టుకోలేక పక్కన వ్యవసాయ బోర్లు వద్ద అరకొరా బిందెలతో నీళ్లు తెచ్చుకుని గొంతులు తడుపుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామంలో నిర్మించిన నీళ్ల ట్యాంకు శుభ్రం చేయడానికి ప్రయత్నం చేయగా దానికి నిచ్చెన లేకపోవడంతో క్లీన్ చేయలేకపోతున్నామని తెలిపారు. నీళ్ల ట్యాంక్ అలా వదిలి వేయడం వలన అందులో కోతులు, వివిధ రకాల పక్షులు పడి చనిపోయి దుర్వాసన వస్తున్నదని వివరించారు. నీళ్ల ట్యాంక్ పగుళ్లు రావడంతో వాటి నుండి నీళ్లు లీకేజీ అయ్యి కుళ్ళిన నీళ్ళు వీధి వెంబడి ప్రవహించడం వలన దుర్గంధం వస్తుందన్నారు. ట్యాంక్ పక్కనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తుప్పు పట్టి ఇళ్లపై కూలడానికి సిద్ధంగా ఉండడంతో ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటున్నామని కంటతడి పెట్టారు. ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా తాగునీటి కోసం పడుతున్న కష్టాలను మండల అధికారులకు, పంచాయతీ కార్యదర్శి కి మా గోడు వినిపించుకున్న వింటారే గాని సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవని ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వాలు మాత్రం యానాదులకు విరివిగా నిధులు కేటాయిస్తున్నామని ప్రసంగాల్లో చెప్తున్నా ఆ నిధులను అధికారులు పక్క దారి పట్టించి యానాదులకు పూర్తిస్థాయిలో అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు యానాది కాలనీ నీ సందర్శించి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో గ్రామములోనే అధికారులు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## రాజు పల్లి గ్రామ సమీపాన

# టమోటా, నీలగిరి తోట అగ్నిప్రమాదం



**పెద్దపంజాణి ఏప్రిల్ 17(ప్రజాప్రతిభ).**

పుంగనూరు అగ్నిమాపక కేంద్ర పరిధిలో పెద్దపంజాణి మండలం రాజు పల్లి గ్రామ సమీపాన టమోటా మరియు నీలగిరి తోట అగ్నిప్రమాదములకు గురైనదని 17-04-2026 వ తేదీన మధ్యాహ్నం సుమారు 03.35 గంటలకు అగ్ని ప్రమాద వార్త వచ్చిన వెంటనే ఇన్చార్జ్ కేంద్రాధికారి గారి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి సంఘటనా స్థలం మనకు చేరుకొని యజమాని 1. కె మంజునాథ రెడ్డి తండ్రి పేరు కె. తిప్పా రెడ్డి, 2. సి రెడ్డప్ప రెడ్డి తండ్రి పేరు సి చెంగారెడ్డి లకు సంబంధించినటువంటి టమోటా మరియు నీలగిరి తోటలను ఫైర్ బీటర్స్ మరియు సెల్ఫ్ ట్యాంక్ సహాయంతో పూర్తిగా ఆపివేయడం జరిగినది. ఈ ప్రమాదంలో సుమారు 10000 రూపాయలు నష్టం జరిగి ఉండవచ్చునని యజమానులు తెలియజేయడం జరిగింది ఈ ప్రమాదమునకు గల కారణం గుర్తు తెలియని వ్యక్తులు బీడీ లేదా సిగరెట్ తాగి మొక్క ఆర్పకుండా పడడం వలన జరిగినట్టు ఊహించడమైనది. ఈ ప్రమాదం నందు అగ్నిమాపక సిబ్బంది ఇ. సుబ్రమణ్యం, జి వెంకటరమణ మరియు పి ఆనంద లు పాల్గొనడం జరిగినది.

# రోటరీ క్లబ్ నందు మహిళలు మరియు

# బాలికల సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం

### - గూడూరు వన్ టౌన్ ఎస్ఐ మనోజ్ కుమార్.





**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 17(ప్రజా ప్రతిభ);**

ఈ కార్యక్రమంలో భాగంగా శక్తి యాప్ గురించి మరియు ఇటీవల డిజిపి ప్రవేశపెట్టిన ఆపరేషన్ చిన్నారి తల్లి గురించి మరియు ఒక దేశ అభివృద్ధికి మహిళలు, బాలికల యొక్క రక్షణ అనేది ఎంత ముఖ్యమో తెలపడం జరిగినది. మహిళలు మరియు బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన చట్టాల గురించి వారికి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో , డిప్యూటీ తాసిల్దారు, సిడిపిఓ మేడం మరియు సూపర్వైజర్లు, మెప్మా కి సంబంధించిన అధికారులు, పీహెచ్సీ డాక్టర్ రేష్మ , ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ని విమర్శించే

# అర్హత రామచంద్ర యాదవ్‌కు లేదు




**గంగవరం ఏప్రిల్ 17( ప్రజా ప్రతిభ)**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విమర్శించే అర్హత శ్రీనివాస్ యాదవ్ కు లేదని జనసేన పార్టీ నాయకులు, బాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల గజేంద్ర ప్రసాద్ ఘాటుగా సవాల్ విసిరారు. బీసీ సంకల్ప దీక్షలో పాల్గొనడానికి శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ నుండి వచ్చి ఇక్కడ నాయకులను విమర్శించే దమ్ము ఎక్కడ ఉందని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమలను ప్రజలు అందిస్తున్న తరుణంలో ఇలాంటి చౌకుబారులు మాటలు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా శ్రీనివాస యాదవ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను విమర్శించిన మాటలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో జనసైనికులే శ్రీనివాస్ యాదవ్ కు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్‌కు ఘన సన్మానం..

### - వాకాడు ఎస్సీ సెల్ అధ్యక్షులు బుజ్జి గేంద్ర అభినందనలు

**వాకాడు ఏప్రిల్ 17 ప్రజా ప్రతిభ**



తిరుపతి జిల్లా వాకాడు..తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్‌ను వాకాడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బుజ్జి గేంద్ర మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి తన హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేశారు.?అనంతరం బుజ్జి గేంద్ర మాట్లాడుతూ.. దళిత నియోజకవర్గ నాయకుడైన డాక్టర్ పాశం సునీల్ కుమార్‌కు రాష్ట్రస్థాయిలో పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి దక్కడం ఈ ప్రాంతానికే గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న సునీల్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని అత్యున్నత రాజ్యాంగ పదవులను అధిష్టించాలని ఆయన ఆకాంక్షించారు.?"గూడూరు గడ్డ.. సునీల్ కుమార్ అడ్డా" అని, రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు దక్కడం పట్ల వాకాడు మండల వ్యాప్తంగా ఉన్న టీడీపీ శ్రేణులు, దళిత సామాజిక వర్గ నేతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని బుజ్జి గేంద్ర పేర్కొన్నారు. ప్రజా పక్షపాతిగా సునీల్ కుమార్ సాగిస్తున్న ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు.

## గుడుపల్లి నూతన

# ఎస్ఐగా పి శ్రీకాంత్ నియామకం

**గుడుపల్లి ఏప్రిల్ 17 ప్రజా ప్రతిభ :-**




గుడుపల్లి మండల పోలీస్ స్టేషన్లో ఎస్ పోస్ట్ చాలా కాలంగా కాలిగా ఉన్న విషయం మండల ప్రజలకు తెలిసిన విషయమే అయితే మూడు రాష్ట్రాల కూడలి అయినా గుడుపల్లి పోస్ట్ కీలకమైనది కావడం తో చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డుడి ఆదేశాల మేరకు, గుడిపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా పి శ్రీకాంత్ చిత్తూరు వి ఆర్ నుండి బదిలీపై వచ్చి విధుల్లో చేరి నట్టు అలాగే అడర్స్ ఇచ్చి వారం కావస్తున్న ఈరోజు మంచిరోజని శుక్రవారం ఛార్జ్ స్వీకరన తరువాత మండలం లో శాంతి భద్రతలాకు,ఈమధ్య రోడ్డు భద్రత లపై, అసంగిక కార్యకలపాలపై కఠినంగా ఉంటానని చెప్పారు అదే సమయంలో మండల ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# 300వ రోజు మొక్కలు నాటే కార్యక్రమం..



**వెంకటగిరి, ఏప్రిల్ 17(ప్రజా ప్రతిభ ):**

ప్రముఖ సామాజిక కార్యకర్త, మార్పు సంస్థ వ్యవస్థాపకులు చిగురుపాటి పవన్ తన జీవిత కాల మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 300వ రోజు కార్యక్రమం సాంఘిక సంక్షేమ వసతిగృహం (3హాస్టల్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్( ఏ. పి. యస్. పి. డి. సి. యల్ )శ్రీహరి బాబు పోలిశెట్టి, సమాజ సేవకులుకంచి గురుప్రసాద్ పాల్గొన్నారు. ముఖ్య అతిథుల చేతులు మీదుగా చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కంచి గురు ప్రసాద్ మాట్లాడుతూ "సమస్య ఎక్కడ ఉంటే, అన్యాయం ఎక్కడ జరిగితే అక్కడ చిగురుపాటి పవన్ ఉంటాడు" అని అన్నారు .భూమి పరిరక్షణ, ఆక్సీజన్ కోసం, వర్షాభావం కొరకు మొక్కలు, అడవులు రక్షించుకోవాలని కోరారు. నిత్యం మొక్కలు నాటుతూ ఆదర్శంగా నిలుస్తున్న పవన్ ను అభినందించారు. అడవుల వల్ల, వృక్షాల వల్ల ప్రయోజనాలు వివరించారు. శ్రీహరి బాబు పోలిశెట్టి మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, అందరూ ఈ విషయం దృష్టిలో పెట్టుకొని భవిష్యత్ తరాల కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ విధిగా మొక్కలు నాటాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మార్పు సంస్థ స్థాపకులు చిగురుపాటి పవన్ మాట్లాడుతూ ఈ కంప్యూటర్ యుగంలో పరిశ్రమలు, వాహనాలు అధికమై కాలుష్యం ఎక్కువగా పెరిగిపోయిందని వీటిని కొంతవరకైనా నివారించేందుకు నా వంతు సేవా కార్యక్రమంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గతంలో ఈ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో రకాలైన సేవా కార్యక్రమాలను నిర్వహించామని తెలియజేశారు. అనంతరం మార్పు సంస్థ వ్యవస్థాపకులు చిగురుపాటి పవన్ ని ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలోతుపాకుల శ్రీనివాసులు ,మాజీ డి. వి. యం. సి సభ్యులు మోపూరు ఆదివయ్య , విజయ్ , కిషోర్...వార్డెన్ కొండస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పాశం సునీల్ కుమార్‌ని కలిసి శుభాకాంక్షలు

## తెలిపిన టిడిపి మాజీ సర్పంచ్ కావలి సుబ్రహ్మణ్యం,



**వాకాడు ఏప్రిల్ 17 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లా వాకాడు మండలం, తెలుగుదేశ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ నియమితులవ్వడం పట్ల గూడూరు నియోజకవర్గ వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో వాకాడు మండలం నెల్లిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా డాక్టర్ పాసిం సునీల్ కుమార్ గారిని గూడూరులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. టిడిపి పార్టీ మాజీ సర్పంచి కావలి సుబ్రహ్మణ్యాన్ని, గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆప్యాయతగా పలకరించడం జరిగింది. నెల్లిపూడి మాజీ సర్పంచి కావలి సుబ్రహ్మణ్యం వెంట తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## గూడూరు శాసనసభ్యులకు కల్లూరు హరీష్ బాబు

# నాయుడు సారధ్యంలో ఘన సన్మానం



**వాకాడు ఏప్రిల్ 17 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లా వాకాడు: టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ను శుక్రవారం ఉదయం గూడూరులో ని ఎమ్మెల్యే గృహం వద్ద వాకాడు మండలం ,నెల్లిపూడి టిడిపి ఇంచార్జ్ కల్లూరు హరీష్ బాబు నాయుడు సారథ్యంలో ఘనంగా సత్కరించి,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అభినందన, సన్మాన కార్యక్రమం నెల్లిపూడిటిడిపి ఇంచార్జ్ కల్లూరు హరీష్ బాబు నాయుడు, టిడిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, జానకిరామిరెడ్డి, పల్లాపల్లి వెంకటేశ్వర్లు, అట్ల వెంకటసుబ్బయ్య, అట్ల కస్తూరయ్య, ఈ వెంకటేశ్వర్లు, హరిబాబు, నారాయణ, ఆర్ సుబ్రహ్మణ్యం , సింహాచలం, గుంటక రమణయ్య, కే సుబ్రహ్మణ్యం, ఈ పోలయ్య, సుబ్బరామయ్య, హరి, ప్రకాష్ ,నారాయణ, ఆర్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు నాయుడు మాట్లాడుతూ శాసనసభ్యులు సునీల్ కుమార్ రాబోవు రోజుల్లో పార్టీ అత్యున్నత పదవులతో పాటు, రాజ్యాంగ పదవులను అధిరోహించి గూడూరు నియోజకవర్గం ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా ట్రెండ్ సెంటర్ ఎమ్మెల్యేగా రాణించాలని ఆయన ఇష్ట దైవాన్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# భక్తులు మెచ్చేలా పెంచలకోన బ్రహ్మోత్సవాలు...

### భక్తులకు అన్ని మౌళిక సౌకర్యాలు :ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ





**వెంకటగిరి, ఏప్రిల్ 17(ప్రజా ప్రతిభ ):**

రాపూరు మండలం పెంచలకోనలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను ఈసారి అంగరంగ వైభవంగా భక్తులు మెచ్చేలా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు . ఈ మేరకు ఈనెల 27 నుంచి మే 3వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలపై సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు ఆయన వెల్లడించారు.రాష్ట్ర దేవాదయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తో కలిసి శుక్రవారం వెంకటగిరి శాసనసభ్యుడు కురుగొండ్ల రామకృష్ణ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రామకృష్ణ కోరారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న స్త్రీశక్తి పథకం కారణంగా ఈసారి మహిళా భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులను నడపాలని సూచించారు.విద్యుత్, పోలీస్, ఫైర్, వైద్య, ఆర్అండ్‌బి, మున్సిపల్, పంచాయతీ శాఖలు సమన్వయంతో పని చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే కురుగొండ్ల స్పష్టం చేశారు. హనుమంతుని సేవ, గరుడ సేవ, కళ్యాణోత్సవం వంటి ప్రధాన రోజుల్లో భక్తులకు ఉచితంగా లడ్డూ ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతో బ్రహ్మోత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఫెస్టివల్ కమిటీని నియమించి బాధ్యతలను అప్పగించినట్లు చెప్పారు. కమిటీ సభ్యులు అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈసారి పెంచలకోన బ్రహ్మోత్సవాలను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో కన్నుల పండుగ గా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రామకృష్ణ పేర్కొన్నారు. కాగా ఎమ్మెల్యే అంతకుముందు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**వెంకటగిరి, ఏప్రిల్ 17(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి నియోజకవర్గం బాలాయపల్లి మండలం వెంగమాంబపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు



ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి, కళాశాలకి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులను తీసుకొని వచ్చారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితంలో కళాశాల విద్యార్థులు కుమారి చాట్ల లలిత, 1000 మార్కులకి గాను 945 మార్కులు చల్లా వర్షిని1000 మార్కులకి గాను942 మార్కులు సాధించారు. మొదటి సం॥ ఫలితాలో ఐశ్వర్య 455 మార్కులకు గాను 379 మార్కులు; గాలి విశితా రెడ్డి 470 మార్కులకి గాను381 మార్కులు వరుసగా ప్రథమ,ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.గత సంవత్సరం పరీక్షా ఫలితాలతో పోలిస్తే, ఈ సంవత్సరం కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని తమ కళాశాలకు చాలా గర్వకారణంగా ఉన్నదని కళాశాల ప్రిన్సిపాల్ అరుణ కుమారి తెలిపారు. ఇంకా ప్రిన్సిపాల్ సిచ్చిందిని, విద్యార్థులని అభినందించారు. అతి తక్కువ ఫీజులు, ఉచిత పాఠ్య పుస్తకాల, ఉచిత మధ్యాహ్న భోజనం,, అందిస్తున్నామన్నారు.విశేష అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బిడ్డలను చేర్పించి బిడ్డల భవిష్యత్తుకు తల్లిదండ్రులు బంగారు బాట వేయాలని ప్రిన్సిపాల్ అరుణ కుమారి పిలుపునిచ్చారు.

## సీబీఎస్ఈ ఫలితాలలో కేవీ ప్రభంజనం



**వెంకటగిరి, ఏప్రిల్ 17(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి పట్టణం బొప్పాపురం లోని పీ.ఎం. శ్రీ కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించి నట్లు ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ పి. ఆనంద్ గణేష్ తెలిపారు. ఇటీవల విడుదలైన సీబీఎస్ఈ ఫలితాలలో 55 మంది విద్యార్థులకు 55 మంది ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత సాధించారని ఆయన పేర్కొన్నారు.అవికా కలచూరి 474/500 తో 94.8 శాతం, జి గురు ప్రవీణ్ 427/500 తో 85.4 శాతం, జె మోహిత్ సాయి 423/500 తో 84.6 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించారన్నారు. 2025-26 విద్యా సంవత్సరం లో కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడం పై ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

## ఎమ్మెల్యే డాక్టర్ పాసిం కు సన్నారెడ్డి చంద్రభూషణ్ రెడ్డి శుభాకాంక్షలు,ఘన సత్కారం



**వాకాడు ఏప్రిల్ 17 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లా వాకాడు: గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడంతో వాకాడు మండలం కొండూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు సన్నారెడ్డి చంద్రభూషణ్ రెడ్డి శుక్రవారం సాయంత్రం గూడూరులోని ఎమ్మెల్యే నివాసం కి వెళ్లి ఎమ్మెల్యే నీ వ్యక్తిగతంగా కలుసుకొని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సత్కరించారు. రాబోవు రోజుల్లో అత్యున్నత పార్టీ, రాజ్యాంగ పదవులు అధిరోహించి పేదల పక్షపాతిగా, ట్రెండ్ సెట్టర్గా రాజకీయాలలో కొనసాగాలని, ఆ ప్రసన్న వెంకటేశ్వర ప్రార్థిస్తున్నట్లు చంద్రభూషణ్ రెడ్డి ఎమ్మెల్యే కి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభినందనలు, శుభాకాంక్షలు కార్యక్రమంలో వాకాడు మండలం మత్స్యకార నాయకుడు, టిడిపి నాయకుడు మహేంద్ర, గంగాధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నారీ శక్తి వందన్ అధినియం బిల్లు నూతన అధ్యాయానికి నాంది

**శాంతిపురం,ఏప్రిల్ 17 (ప్రజా ప్రతిభ):**

నారీ శక్తి వందన్ అధినియం మహిళా సాధికారతలో నూతనాధ్యాయమని,చట్టసభల్లో మహిళలకు సముచిత ప్రాతినిధ్యం లభించడం శుభ సూచకమని చరిస్మా రూరల్ ఫౌండేషన్ చైర్మన్ జి.ఎస్.అనసూయ పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు దశాబ్దాల కల అయిన ఈ బిల్లు ప్రధాని మోదీ దృఢ సంకల్పం వల్లే సాధ్యమైందని,2029 నాటికి ఇది క్షేత్రస్థాయిలో అమలు కావాలని ఆకాంక్షించారు. గతంలో నందమూరి తారక రామారావు,నేడు నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ మహిళల ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు.నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైనప్పుడే దేశ ప్రగతి సాధ్యమని జి ఎస్ అనసూయ స్పష్టం చేశారు.మహిళా సమాఖ్య సమాజ శ్రేయస్సుకు దోహదపడుతున్న మహిళల సాధికారతకు సహకరించాలని అన్నారు.దేశ జనాభాలో



సగభాగం ఉన్న మహిళలు నేడు అన్ని రంగాలలో భాగస్వాములై దేశాభివృద్ధికి పాటుపడుతున్న క్రమంలో మహిళలకు కొత్త చట్టాలను తీసుకొచ్చి మహిళలను ముందుకు నడిపిస్తున్నటువంటి ప్రతి ఒక్క నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్‌ను ఘనంగా సన్మానించిన వాకాడు మండల నాయకులు

**వాకాడు ఏప్రిల్ 17 ప్రజా ప్రతిభ**



తిరుపతి జిల్లా వాకాడు..తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాసిం సునీల్ కుమార్ కు పార్టీ అధిష్టానం కీలక బాధ్యతలను అప్పగించింది. ఆయనను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు నారా లోకేష్ నిర్ణయం తీసుకోవడం పట్ల నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. కష్టపడి పనిచేసే నాయకత్వానికి దక్కిన గౌరవంగా ఈ పదవిని కార్యకర్తలు అభివర్ణిస్తున్నారు. ఈ నియామక వార్త తెలియగానే గూడూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ కార్యకర్తలు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు.?ఈ నేపథ్యంలో గూడూరులోని ఎమ్మెల్యే నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది. వాకాడు మండల సీనియర్ నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు ఆయనను కలిసి ఘనంగా సత్కరించారు. శాలువాలు కప్పి, పూలమాలలతో నింపి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సునీల్ కుమార్ సమర్థవంతమైన నాయకత్వానికి ఈ పదవి ఒక నిదర్శనమని, రాష్ట్ర స్థాయిలో ఆయనకు గుర్తింపు లభించడం గూడూరు నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు. పార్టీకి వెన్నెముకగా ఉంటూ క్యాడర్‌ను నడిపిస్తున్న ఆయనకు ఈ గౌరవం దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.?తెలుగు యువత అధికార ప్రతినిధి మీజురు ధనంజయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, డాక్టర్ పాసిం సునీల్ కుమార్ కు రాష్ట్ర స్థాయిలో పదవి లభించడం యువత అందరికీ గర్వకారణమని కొనియాడారు. యువతను ప్రోత్సహించడంలో చంద్రబాబు, లోకేష్ ఎప్పుడూ ముందుంటారని, సునీల్ కుమార్ నియామకంతో అది మరోసారి నిరూపితమైందన్నారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ మరింత బలోపేతం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ౧చీూఖీ నాయకుడు తీపులపూడి అన్వేష్ మాట్లాడుతూ, విద్యార్థులకు, యువతకు సునీల్ కుమార్ ఒక స్ఫూర్తిప్రదాత అని, ఎమ్మెల్యేగా ఆయన అందిస్తున్న సేవలు అనన్యసామాన్యమని కొనియాడారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆయనకు బాధ్యతలు అప్పగించడం వల్ల విద్యార్థి, యువజన విభాగాలకు పెద్దపీట వేసినట్లయిందని, నియోజకవర్గ అభివృద్ధిలో తామంతా భాగస్వామ్యం అవుతామని తెలిపారు.?ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దోసకాయ కృష్ణమూర్తి, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఇంగిలాల బుజ్జి గేంద్ర సహా పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. సునీల్ కుమార్ నియామకంతో గూడూరులో పార్టీ కేడర్ లో సరికొత్త జోష్ కనిపిస్తోంది.

## పిల్లలు, తల్లులకు సంపూర్ణ పోషక ఆహారమే అభివృద్దే లక్ష్యం

**- సి. డి . పి. వో శంషాద్ బేగం..**



**వెంకటగిరి, ఏప్రిల్ 17(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి ఐ. సి. డ్. యస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాలయపల్లి మండలం వెంకట రెడ్డి పల్లి, వెంగమాంబ పురం గ్రామాలలో శుక్రవారం పోషణ పక్వాడా కార్యక్రమం జరిగింది. సి. డి . పి. వో శంషాద్ బేగం తల్లులకు బిడ్డల సంరక్షణ, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పౌష్టిక ఆహారంపై అవగాహనా కల్పించడం జరిగింది. పిల్లలకు ఆహార విషయంలో జాగ్రత్తలు పాటించాలని,జంక్ ఫుడ్ ఆహారం ద్వారా కలిగే నష్టాలను వివరించడం జరిగింది . తల్లి బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లి పలు మాత్రమే ఇవ్వాలన్నారు. తరువాత మాత్రమే అనుబంధ పోషక ఆహారం ఇవ్వాలని తెలిపారు. సభ్యులు ప్రతి ఒక్కరికి వి. ఓలు పోషణ విషయంలో అవగాహనా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శేషమ్మ , అంగన్వాడీ కార్యకర్తలు,ఏ. యన్. యంలు, ఆశ లు పాల్గొన్నారు.

## గుడుపల్లి స్త్రీ శక్తీ బిల్డిగ్‌లో ఆరోగ్య శాఖ

**- కార్యక్రమంలో పాల్గొన్న కాడ పిడి వికాస్ మార్మాత్**



**ఏప్రిల్ 17(ప్రజా ప్రతిభ ):**

టాటా డైగ్నో సంజీవిని ద్వారా నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మొదట గా కుప్పంలో పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రతి ఒక్కరి రక్త నమూనా సేకరించి వారికీ అన్నిరకాల పరీక్షలు నిర్వహించి వారి అధించాల్సిన వైద్య సలహాలు ఇక్కడ నుంచే విదేశీ, అలానే పెద్ద హాస్పిటల్ కు వెళ్లనవసరం లేదని ఇక్కడ అన్నిరకల వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమం లో ఏఎంసి చేర్మెన్ జిఎం రాజు, మండల అధ్యక్షులు సుబ్బు, వాల్మీకి స్టేట్ డైరెక్టర్ బాబు నాయుడు, హేమంబార్ గౌడు, బెటప్ప నాయుడు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## ఆసియాలో అత్యంత ధనవంతుడిగా గౌతమ్ అదానీ..



**న్యూఢిల్లీ:** ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా నిలిచారు ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ. అంతేకాదు.. మరో భారతీయ వ్యాపారవేత్త ముకేష్ అంబానీని దాటి ఆయన ఈ స్థానం సంపాదించారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతులైన టాప్ 20 జాబితాను బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ సంస్థ విడుదల చేసింది. ఈ 20 మందిలో ఇండియా నుంచి ఇద్దరు ఉన్నారు. అది గౌతమ్ అదానీ, ముకేష్ అంబానీ. మిగతా వారిలో ఫ్రాన్స్ నుంచి ఒకరు, స్పెయిన్ నుంచి మరొకరు, మెక్సికో నుంచి ఇంకొకరు ఉన్నారు.

ఈ ఐదుగురు మినహా టాప్ 20లో మిగతా 15 మంది అమెరికన్లే ఉండటం విశేషం. ఎప్పట్లాగే ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా ఎక్స్, స్పేస్ ఎక్స్, టెస్లా సంస్థల అధినేత ఎలాన్ మస్క్ నిలిచారు. ఈ జాబితాలో గౌతమ్ అదానీ 19వ స్థానంలో, అంబానీ 20వ స్థానంలో ఉన్నారు. అంబానీ సంపద విలువ 92.6 బిలియన్ డాలర్లు. ఆయన సంపద 8.10 బిలియన్ డాలర్లు పెరిగింది. ఆ తర్వాత స్థానంలో 90.8 బిలియన్ డాలర్లతో అంబానీ నిలిచారు. ఆయన సంపద 16.9 బిలియన్ డాలర్లు తగ్గింది. వారెన్ బఫెట్, బిల్‌గేట్స్, లారి ఎల్లిసన్‌ల ఆదాయం తగ్గి, స్థానాలు దిగాజారారు. టాప్ 20 జాబితా ఇది.

ఎలాన్ మస్క్ (626 బిలియన్ డాలర్లు), లారీ పేజ్ (286 బిలియన్ డాలర్లు), జెఫ్ బెజోస్ (269 బిలియన్ డాలర్లు), సెర్గీ బ్రిన్ (266 బిలియన్ డాలర్లు), మార్క్ జుకర్ బర్గ్ ( 239 బిలియన్ డాలర్లు), లారీ ఎల్లిసన్ ( 230 బిలియన్ డాలర్లు), మైకేల్ డెల్ ( 170 బిలియన్ డాలర్లు), జెన్సన్ హాంగ్ ( 164 బిలియన్ డాలర్లు), బెర్నార్డ్ ఆర్నాల్ట్ ( 164 బిలియన్ డాలర్లు), జిమ్ వాల్టన్ ( 150 బిలియన్ డాలర్లు), స్టీవ్ బాల్మర్ ( 148 బిలియన్ డాలర్లు), రాబ్ వాల్టన్ ( 147 బిలియన్ డాలర్లు), అలైస్ వాల్టన్ ( 146 బిలియన్ డాలర్లు), వారెన్ బఫెట్ ( 142 బిలియన్ డాలర్లు), కార్లోస్ స్లిమ్ ( 130 బిలియన్ డాలర్లు), అమాన్సియో ఓర్టెగా ( 130 బిలియన్ డాలర్లు), బిల్ గేట్స్ ( 104 బిలియన్ డాలర్లు), థామస్ పీటర్‌ఫై ( 93.8 బిలియన్ డాలర్లు), గౌతమ్ అదానీ ( 92.6 బిలియన్ డాలర్లు), ముఖేష్ అంబానీ ( 90.8 బిలియన్ డాలర్లు).

## బంగారం దిగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం..

**15 బ్యాంకులకు అనుమతి**

**బంగారం, వెండి దిగుమతికి 15 బ్యాంకులకు కేంద్రం అనుమతి**

**2026 ఏప్రిల్ 1 నుంచి 2029 మార్చి 31 వరకు అమల్లో ఉండేలా ఉత్తర్వులు**

**దిగుమతుల్లో పారదర్శకత పెంచడమే లక్ష్యమని ప్రభుత్వం వెల్లడి**

**మార్చిలో 9 నెలల కనిష్ఠానికి పడిపోయిన బంగారం దిగుమతులు**

**భారత్‌లో గోల్డ్ ఈటీఎఫ్‌లు, డిజిటల్ గోల్డ్‌కు పెరుగుతున్న ఆదరణ**



**న్యూఢిల్లీ:** బంగారం, వెండి దిగుమతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని 15 ప్రధాన బ్యాంకులకు పసిడి, వెండిని దిగుమతి చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) శుక్రవారం ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ అనుమతులు 2026 ఏప్రిల్ 1 నుంచి 2029 మార్చి 31 వరకు మూడేళ్ల పాటు అమల్లో ఉంటాయి. బులియన్ దిగుమతులను క్రమబద్ధీకరించడం, నియంత్రిత మార్గాల ద్వారా వాటిని ట్రాక్ చేయడం ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. దీని ద్వారా పారదర్శకతను పెంచడంతో పాటు, బంగారం, వెండి వ్యాపారంలో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి అధికారం పొందిన ఈ బ్యాంకుల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యెస్ బ్యాంక్ వంటి దిగ్గజ ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉన్నాయి. అయితే, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్బేర్‌బ్యాంక్‌లకు మాత్రం కేవలం బంగారం దిగుమతికి మాత్రమే అనుమతి లభించింది.

ఈ నేపథ్యంలో, దేశంలో బంగారం మార్కెట్ సరళిపై ప్రపంచ స్వర్ణ మండలి (వరల్డ్ గోల్డ్ కౌన్సిల్) విడుదల చేసిన నివేదిక ఆసక్తికర విషయాలను వెల్లడించింది. దీని ప్రకారం, 2026 మార్చి నెలలో భారత్ బంగారం దిగుమతులు భారీగా తగ్గి 9 నెలల కనిష్ఠ స్థాయికి చేరాయి. ఆ నెలలో కేవలం 3.1 బిలియన్ డాలర్ల విలువైన పసిడి మాత్రమే దిగుమతి అయింది. పరిమాణం పరంగా చూస్తే ఇది 20-25 టన్నులు మాత్రమే. సాధారణంగా 12 నెలల సగటు దిగుమతి 62 టన్నులుగా ఉండగా, అందులో ఇది చాలా తక్కువ. మధ్యప్రాచ్యం నుంచి విమాన రాకపోకలకు అంతరాయాలు కలగడం, డిమాండ్ తగ్గడం వంటివి ఇందుకు కారణాలని నివేదిక పేర్కొంది.

## అంతర్జాతీయ పరిణామాలతో మార్కెట్ల జోరు...

**లాభాల్లో ముగిసిన సూచీలు**

**అమెరికా-ఇరాన్ చర్చల నేపథ్యంలో ఇన్వెస్టర్లలో ఆశావహ దృక్పథం**

**ప్రధాన సూచీలను మించి రాణించిన మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్**

**నష్టాలతో ముగిసిన ఐటీ రంగం షేర్లు**




**ముంబై:** వారాంతంలో అమెరికా, ఇరాన్ మధ్య జరగనున్న చర్చలపై ఇన్వెస్టర్లు ఆశావహ దృక్పథంతో ఉండటంతో భారత ఈక్విటీ మార్కెట్లు శుక్రవారం లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు తగ్గుముఖం పడతాయన్న అంచనాలతో కొనుగోళ్ల వైపు మొగ్గు చూపారు. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 504.86 పాయింట్లు లాభపడి 78,493.54 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 156.80 పాయింట్లు పెరిగి 24,353.55 వద్ద నిలిచింది.

ట్రేడింగ్‌లో హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు రాణించి మార్కెట్లకు మద్దతునిచ్చాయి. రంగాల వారీగా చూస్తే ఎఫ్‌ఎంసీజీ, ఆయిల్ అండ్ గ్యాస్, మీడియా సూచీలు మంచి లాభాలు సాధించగా, ఐటీ రంగం షేర్లు మాత్రం నష్టాలతో ముగిశాయి. ప్రధాన సూచీలతో పోలిస్తే మిడ్‌క్యాప్ 1.27 శాతం, స్మాల్‌క్యాప్ 1.48 శాతం మేర లాభపడి మెరుగైన పనితీరు కనబరిచాయి.



# గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్... ఉత్కంఠ పోరులో కోల్‌కతాపై గుజరాత్ విక్టరీ

**ఐపీఎల్‌లో కోల్‌కతాపై 5 వికెట్ల తేడాతో గుజరాత్ గెలుపు**

**కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (86) అద్భుత ఇన్నింగ్స్‌తో టైటాన్స్ విజయం**

**లక్ష్యఛేదనలో తడబడ్డా చివరి ఓవర్లో గట్టెక్కిన గుజరాత్**

**కామెరూన్ గ్రీన్ (79) ఒంటరి పోరాటం వృథా**

**బౌలింగ్‌లో 3 వికెట్లతో మెరిసిన కగిసో రబాడ**



**కోల్‌కతా:** ఐపీఎల్ 2026లో భాగంగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో గుజరాత్ టైటాన్స్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (86; 50 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆడిన అద్భుతమైన ఇన్నింగ్స్ గుజరాత్ విజయంలో కీలకపాత్ర పోషించింది. 181 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్, మరో రెండు బంతులు మిగిలి ఉండగానే 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్‌కు మంచి ఆరంభం లభించింది. కెప్టెన్ గిల్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. సాయి సుదర్శన్ (22), జోస్ బట్లర్ (25) వేగంగా పరుగులు సాధించి ఔటయ్యారు. ఆ తర్వాత గిల్ బాధ్యతాయుతంగా ఆడి జట్టును విజయానికి చేరువ చేశాడు. గిల్ ఔటైన తర్వాత కాస్త ఉత్కంఠ నెలకొన్నప్పటికీ, రాహుల్ తెవాటియా, షారుఖ్ ఖాన్ మిగిలిన లాంఛనాన్ని పూర్తి చేసి జట్టుకు విజయాన్ని అందించారు. కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి రెండు వికెట్లు తీశాడు.

అంతకుముందు, టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా, కామెరూన్ గ్రీన్ (79 పరుగులు; 55 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సర్లు) ఒంటరి పోరాటంతో నిర్ణీత 20 ఓవర్లలో 180 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ రహానే డకౌట్ కాగా, ఇతర బ్యాటర్లు విఫలమయ్యారు. రోవ్‌మన్ పావెల్ (27), రమణ్ దీప్ సింగ్ (17) కాసేపు గ్రీన్‌కు సహకరించారు. గుజరాత్ బౌలర్లలో కగిసో రబాడ 3 వికెట్లతో సత్తా చాటగా, మహమ్మద్ సిరాజ్ పొదుపుగా బౌలింగ్ చేసి 2 వికెట్లు పడగొట్టాడు

## డగౌట్‌లో ఫోన్.. రాజస్థాన్ మేనేజర్‌కు లక్ష జరిమానా..!

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ మేనేజర్ రోమి భిందర్‌కు భారీ ఊరట లభించింది. ఐపీఎల్ కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన అతడిపై బీసీసీఐ అవినీతి నిరోధక శాఖ జాలి చూపించింది. డగౌట్‌లో ఫోన్ ఉపయోగించిన అతడికి భారీ ఫైన్ విధించడంతో పాటుమరోసారి అలాంటి తప్పు చేయకూడదని రోమిని హెచ్చరించింది. కోడ్ ఉల్లంఘించినందుకు రోమికి రూ.1 లక్ష జరిమానా విధించామని శుక్రవారం బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించాడు.



గువాహటిలో ఏప్రిల్ 10న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ తలపడ్డాయి. మ్యాచ్ సమయంలో జట్టు సభ్యులు, కోచింగ్ సిబ్బందితో కలిసి డగౌట్ కూర్చున్న రాజస్థాన్ మేనేజర్ రోమి భిందెర్ ఫోన్ చూస్తూ కనిపించాడు. దాంతో, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న రిఫరీ అతడిపై ఫిర్యాదు చేశాడు. అయితే.. తాను ఆరోజు మ్యాచ్ వేళ ఎందుకు ఫోన్ ఉపయోగించాల్సి వచ్చింది? అనేది అవినీతి నిరోధక శాఖకు రోమి వివరించాడు.

కానీ, అతడి వివరణతో పూర్తిగా సంతృప్తి చెందని అవినీతి నిరోధక విభాగం.. అతడిపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశించింది. ఈ చర్యల్లో భాగంగానే రోమికి రూ.1 లక్ష జరిమానా పడిందని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపాడు. మొదటి తప్పిదం కాబట్టి.. ఈసారి జరిమానాతో సరిపెట్టామని, మరోసారి నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రోమిని అవినీతి నిరోధక శాఖ హెచ్చరించింది. దాంతో, హమ్మయ్య బతికిపోయాను' అని రాజస్థాన్ మేనేజర్ ఊపిరి పీల్చుకున్నాడు.

ప్రఫుల్, షకీబ్ దెబ్బకు ఐపీఎల్ -19లో వైభవ్ సూర్యవంశీ మెరుపులతో వరసగా నాలుగు విజయాలు సాధించిన రాజస్థాన్ రాయల్స్ హైదరాబాద్‌లో మాత్రం తడబడింది. ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కొత్త కుర్రాళ్లు ప్రఫుల్ హింగే, షకీబ్ హుస్సేన్‌లు తలా నాలుగేసి వికెట్లతో చెలరేగగా ఆ జట్టుకు తొలి ఓటమికి ఎదురైంది. ఆరెంజ్ ఆర్మీ నిర్దేశించిన 217 పరుగుల ఛేదనలో రాజస్థాన్ 159కే కుప్పకూలింది.

## పాండ్యాలో ఆ లక్షణాలు లేవు.. హిట్‌మ్యాన్‌కే మళ్లీ కెప్టెన్సీ ఇవ్వాలి..!

**న్యూఢిల్లీ:** ప్రతి సీజన్‌లో పంజా విసిరే ముంబై ఇండియన్స్ గత రెండు సీజన్లుగా తేలిపోతోంది. పంతొమ్మిదో ఎడిషన్‌ను విజయంతో ఆరంభించినా వరసగా మూడు ఓటములతో ముంబై వెనకబడింది. సొంత మైదానమైన వాంఖడేలోనూ ముంబై పాచిక పారలేదు. లీగ్ దశలో తడబాటులో ప్లే ఆఫ్స్ అవకాశాలు సన్నగిల్లుతున్న వేళ కెప్టెన్సీ మార్పు అనివార్యమని మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అంటున్నాడు. ఐదుసార్లు ఛాంపియన్ మళ్లీ మునపటి జోరందుకోవాలంటే రోహిత్ శర్మకు తిరిగి సారథ్యం అప్పగించాలని తివారీ అభిప్రాయపడ్డాడు.



ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్ హవానే వేరు. ఏకంగా ఐదుసార్లు టైటిల్ విజేతగా నిలిచిన ముంబై ఈమధ్య కాలంలో తడబడుతోంది. టీ20 సారథిగా మెప్పించిన హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆ జట్టు పేలవమైన ఆటతో నిరాశపరుస్తోంది. పంతొమ్మిదో సీజన్‌లో ఈ మేటి జట్టు ఒకేఒక విజయంతో ప్లే ఆఫ్స్ రేసులో ఆమడ దూరంలో ఉంది. వాంఖడేలో పంజాబ్ కింగ్స్ చేతిలో 7 వికెట్ల తేడాతో హార్దిక్ పాండ్యా బృందం ఓటమిని అభిమానులే కాదు ఫ్రాంచైజీ జీర్ణించుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలో కెప్టెన్సీ మార్పుతోనే ముంబై మళ్లీ విజయాల తోవ తొక్కుతుందని మనోజ్ తివారీ అంటున్నాడు. క్రిక్‌బజ్‌తో మాట్లాడిన తివారీ.. మళ్లీ రోహిత్‌ను కెప్టెన్ చేయాలని సూచించాడు.

'యాజమాన్యం ఎక్కడి నుంచి వస్తుంది? ప్రతి ఒక్కరు తమను తాము ఆత్మపరిశీలన చేసుకోవాలి. మీరు ఎలా ఆడుతున్నారు? అనేది గమనించాలి. ఈ ఒక్క ఏడాది మీరు బాగా ఆడడం లేదంటే ఈ తప్పు ఈసారి జరిగిందని కాదు. మీ మూలాలను కూడా తెలుసుకోవాల్సి ఉంటుంది. 2015 నుంచి 2023 వరకూ రోహిత్ సారథ్యంలో ముంబై ఐదుసార్లు ట్రోఫీని ఒడిసిపట్టింది. ఒక కెప్టెన్సీ విషయానికొస్తే.. శ్రేయస్ అయ్యర్ అద్భుతం. అదే ముంబై నాయకుడు మాత్రం వ్యూహాలు పన్నడంలో చాలా బలహీనంగా కనిపిస్తున్నాడు. ఈ సమస్యకు పరిష్కారం ఏంటంటే పాండ్యాను కెప్టెన్సీ నుంచి తప్పించాలి. మళ్లీ రోహిత్‌కే ముంబై పగ్గాలు అప్పగించాలి. ముంబై యాజమాన్యం రోహిత్‌ను సారథిగా తప్పించి అతడికి అన్యాయం చేసింది' అని మనోజ్ తివారీ పేర్కొన్నాడు.

# ఐపీఎల్‌లో టీ20 సంచలనం..

**ముంబై పేసర్‌ను పట్టేసిన చెన్నై..!**

**ముంబై:** ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో గాయాల బారిన ఆటగాళ్ల స్థానంలో కొత్తవాళ్లు అవకాశాలు దక్కించుకుంటున్నారు. ఇప్పటికే ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ స్క్వాడ్‌లో మార్పులు చేయగా.. గుజరాత్ టైటాన్స్ సైతం కొత్త కుర్రాడిని తీసుకుంది. గాయపడిన టామ్ బ్యాంటన్ స్థానంలో కొన్నొర్ ఎస్టెర్‌హుజెన్‌ను స్క్వాడ్‌లో చేర్చుకుంది గుజరాత్. చెన్నై సూపర్ కింగ్స్ సైతం ప్రధాన పేసర్ ఖలీల్ అహ్మద్ స్థానాన్ని ముంబై పేసర్ ఆకాశ్ మధ్వాల్‌తో భర్తీ చేసింది.


పంతొమ్మిదో సీజన్‌లో నిరాశపరుస్తున్న గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ స్క్వాడ్‌లో మార్పులు చేసింది. వేలిగాయంతో బాధ పడుతున్న టామ్ బ్యాంటన్ స్థానంలో దక్షిణాఫ్రికా చిచ్చరపిడుగు కొన్నొర్ ఎస్టెర్‌హుజెన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది గుజరాత్. పొట్టి క్రికెట్ సంచలనంగా పేరొందిన ఈ కుర్రాడు ఇటీవల కివీస్ గడ్డపై రెచ్చిపోయాడు.

అరంగేట్రం సిరీస్‌లో ఆడిన ఐదు మ్యాచుల్లో 145.98 స్ట్రయిక్ రేటుతో 200 పరుగులు సాధించి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డను అందుకున్నాడు కొన్నొర్. స్వదేశంలో జరిగే ఎస్ఏ20లో ఎంఐ కేప్‌టౌన్, ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ఆడిన అనుభవం కొన్నొర్‌కు ఉంది. దాంతో.. బ్యాంటన్ స్థానంలో దూకుడుగా ఆడగల ఈ కుర్రాడిని ర.75 లక్షల కనీస ధరకు సొంతం చేసుకుంది గుజరాత్.

ఖలీల్ స్థానంలో మధ్వాల్

వరసగా రెండు విజయాలతో జోరుమీదున్న చెన్నై సూపర్ కింగ్స్ స్క్వాడ్‌లోకి ఆకాశ్ మధ్వాల్ వచ్చాడు. మ్యాచ్‌లో గాయపడి టోర్నీ మొత్తానికి దూరమైన ఖలీల్ అహ్మద్ స్థానంలో ఈ కుర్రాడికి చోటు దక్కింది. కుడిచేతి వాటం పేసరైన మధ్వాల్ డెత్ ఓవర్లలో వికెట్లు తీయడంలో దిట్ట. 2023 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తరఫున బరిలోకి దిగిన ఈ కుర్రాడు 8 మ్యాచుల్లో 14 వికెట్లతో సత్తా చాటాడు. ఎలిమినేటర్‌లో గుజరాత్‌పై 5/5తో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడీ స్పీడ్‌స్టర్.





## సంక్రాంతికి వస్తున్నాం..
# నాకెంతో ప్రత్యేకం



**టాకీస్:** విక్టరీ వెంకటేష్ హీరోగా దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించడమే కాకుండా తాజాగా ప్రతిష్టాత్మక అవార్డును కూడా సొంతం చేసుకుంది. ముంబైలో జరిగిన ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డుల వేడుకలో అనిల్ రావిపూడి తెలుగు విభాగంలో 'ఉత్తమ దర్శకుడు' పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కెరీర్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా అత్యంత ప్రత్యేకమైనదని తెలిపాడు. కేవలం రూ.50 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి, పెట్టిన పెట్టుబడికి ఆరు రెట్ల లాభాలను తెచ్చిపెట్టడం ఒక దర్శకుడిగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ సినిమాకు కమర్షియల్ సక్సెస్‌తో పాటు విమర్శకుల ప్రశంసలు మరియు జాతీయ స్థాయి అవార్డు దక్కడం పట్ల అనిల్ రావిపూడి హర్షం వ్యక్తం చేశారు.



# చిరాగ్ పాశ్వాన్‌తో ఎలాంటి రిలేషన్ లేదు
## క్లారిటీ ఇచ్చిన నటి కంగనా రనౌత్

**టాకీస్:** కంగనా రనౌత్, చిరాగ్ పాశ్వాన్ ఆ ఇద్దరూ ఇప్పుడు ఫుల్ బిజీ అయ్యారు. పబ్లిక్ ఈవెంట్స్‌లో తరుచూ కనిపిస్తున్నారు. దీంతో కొందరు డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. ఆ ఎంపీలు ఇద్దరూ రొమాంటిక్ రిలేషన్‌లో ఉన్నారా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫిల్మ్ స్టార్ , ఎంపీ కంగనా రనౌత్ క్లారిటీ ఇచ్చారు. ఆ రూమర్స్‌కు ఆమె చెక్ పెట్టారు. చిరాగ్ పాశ్వాన్ కేవలం ఫ్రెండ్ మాత్రమే అని ఆమె చెప్పారు. తమ మధ్య రొమాన్స్ లేదని కంగనా పేర్కొన్నది. తమ మధ్య చాన్నాళ్ల పరియం ఉ ఒదని, పదేళ్ల క్రితం ఇద్దరం కలిసి సినిమా తీశామని, ఒకవేళ తమ మధ్య ప్రేమాయణం సాగి ఉంటే, మాకు పిల్లలు పుట్టేవారని కంగనా రనౌత్ పేర్కొన్నది. పాశ్వాన్‌తో తన రిలేషన్ చాన్నాళ్ల నుంచి అలాగే ఉందన్నారు. ఒకవేళ తనకు రొమాన్స్ కావాలనుకుంటే, అది జరిగేదని, కానీ అలాంటిది ఏమీ లేదని, అది కేవలం ఫ్రెండ్లీ పరిచయం మాత్రమే అని, అతను కూడా ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వచ్చాడని, అందుకే తమ మధ్య పరిచయం కాస్త చనువుగా ఉంటుందని ఆమె అన్నారు. 2011లో రిలీజైన మిలే నా మిలే హమ్ చిత్రంలో కంగనా, చిరాగ్ పాశ్వాన్ కలిసి నటించారు. తన్వీర్ ఖాన్ ఆ చిత్రాన్ని డైరెక్ట్ చేశారు. ఆ తర్వాత ఇద్దరూ రాజకీయాల్లో రాణించారు. కానీ కంగనా అడపాదడపా చిత్రాల్లో నటిస్తోంది. చివరిసారి ఆమె ఎమర్జెన్సీ చిత్రంలో యాక్ట్ చేశారు.

## కోలీవుడ్‌లో కలకలం..
# 'జైలర్ 2' సీన్స్ లీక్!




**టాకీస్:** కోలీవుడ్‌లో వరుస లీకేజీల కలకలం చిత్ర పరిశ్రమను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని రోజుల క్రితమే 'జన నాయగన్' చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాలు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షం కాగా, ఇప్పుడు సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జైలర్ 2' షూటింగ్ ఫుటేజీ కూడా బయటకు రావడం సంచలనం సృష్టిస్తోంది.

నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ మూవీలోని ఒక కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతోంది. ఈ పరిణామంతో షాక్‌కు గురైన నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ వెంటనే రంగంలోకి దిగింది. తమ యాంటీ పైరసీ టీమ్ నిరంతరం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను పర్యవేక్షిస్తోందని, లీకైన కంటెంట్‌ను షేర్ చేసినా లేదా ప్రమోట్ చేసినా అటువంటి అకౌంట్లపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా వాటిని శాశ్వతంగా తొలగిస్తామని హెచ్చరించింది. దాదాపు చివరి దశకు చేరుకున్న ఈ సినిమా షూటింగ్‌ను 2026 ఏప్రిల్ నాటికి పూర్తి చేసి, అదే ఏడాది జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. రమ్యకృష్ణ, యోగి బాబుతో పాటు మోహన్‌లాల్, శివరాజ్ కుమార్ వంటి దిగ్గజ తారలు నటిస్తున్న ఈ సినిమా స్థాయిని దృష్టిలో ఉంచుకుని, అభిమానులు ఎవరూ ఇటువంటి లీకేజీలను ప్రోత్సహించవద్దని, కేవలం అధికారిక అప్‌డేట్స్‌ను మాత్రమే ఫాలో అవ్వాలని చిత్ర యూనిట్ విజ్ఞప్తి చేస్తోంది. వరుసగా స్టార్ హీరోల సినిమాల దృశ్యాలు ఇలా లీక్ అవుతుండటం ఇప్పుడు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.


===

# త్రివిక్రమ్‌తో ఎన్టీఆర్ మరో సినిమా



**టాకీస్:** ఎన్టీఆర్ వరుసగా భారీ ప్రాజెక్టులతో తన ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్' అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న తారక్, తన తదుపరి చిత్రాన్ని మాటల మాంత్రికుడు శ్రీనివాస్‌తో చేయనున్న విషయం తెలిసిందే. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన అరవింద సమేత వీర రాఘవ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింతగా పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం ఆధ్యాత్మికత, కమర్షియల్ ఎలిమెంట్స్ మేళవింపుతో కూడిన విభిన్న కథాంశంతో తెరకెక్కనుంది. ముఖ్యంగా కుమారస్వామి నేపథ్యం ఉండబోతుందని, విజువల్ వండర్‌గా మలచడానికి త్రివిక్రమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో ఆసక్తికర అంశం టైటిల్. సోషల్ మీడియాలో వినిపిస్తున్న ప్రచారం ప్రకారం, ఈ చిత్రానికి 'గాడ్ ఆఫ్ వార్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారట. టైటిల్‌ను బట్టి చూస్తే, ఈసారి ఎన్టీఆర్‌ను మరింత ఉగ్రరూపంలో, శక్తివంతమైన పాత్రలో చూపించే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ రెండు సినిమాలకు సంబంధించిన కీలక అప్‌డేట్స్ రావొచ్చని ఫిలింనగర్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ఒకే రోజు త్రివిక్రమ్ ప్రాజెక్ట్ అధికారిక ప్రకటనతో పాటు, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోని 'డ్రాగన్' నుంచి కూడా అప్డేట్ వచ్చే అవకాశం ఉందట. ఈ డబుల్ అనౌన్స్‌మెంట్స్ ఎన్టీఆర్ అభిమానులకు నిజమైన పండుగలా మారనుండడం ఖాయం. ఒకవైపు భారీ యాక్షన్ డ్రామా, మరోవైపు ఆధ్యాత్మిక బ్యాక్‌డ్రాప్‌లో విజువల్ గ్రాండియర్ ఇలా రెండు విభిన్న జానర్లలో సినిమాలు చేయడం ద్వారా తారక్ తన గ్లోబల్ ఇమేజ్‌ను మరింత బలోపేతం చేస్తున్నాడు. మొత్తంగా ఎన్టీఆర్ తన కెరీర్‌లో అత్యంత కీలక దశలో ఉన్నాడని చెప్పాలి. వరుసగా భారీ ప్రాజెక్టులు, స్టార్ డైరెక్టర్లతో కాంబినేషన్లు, విభిన్న కథలు అన్నీ కలిసి టాలీవుడ్‌లో మరో సెన్సేషన్ సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇక ఈ సినిమాలు ప్రేక్షకులను ఎలా అలరిస్తాయో చూడాలి.

# 16 ఏళ్ల న్యాయపోరాటం..
## నటి తమన్నాకు మద్రాస్ హైకోర్టులో భారీ షాక్!



**టాకీస్:** మద్రాస్ హైకోర్టులో ప్రముఖ నటి తమన్నా భాటియాకు భారీ షాక్ తగిలింది. సుమారు 16 ఏళు ్లగా సాగుతున్న సుదీర్ఘ న్యాయ పోరాటంలో చివరకు ఆమెకు చుక్కెదురైంది. గతంలో 'పవర్ సోప్స్' అనే సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేసిన తమన్నా, తన ఒప్పంద కాలం ముగిసిన తర్వాత కూడా ఆ సంస్థ తన ఫోటోలను ప్రకటనల్లో వాడుకుందని ఆరోపిస్తూ 2011లో కోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా ఫోటోలు వాడినందుకు గాను కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఆమె సివిల్ సూట్ దాఖలు చేశారు. అయితే ఈ కేసును విచారించిన మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్, తమన్నా ఆరోపణలకు తగిన సాక్ష్యాధారాలు లేవని స్పష్టం చేసింది. ఆమె సమర్పించిన సబ్బు కవర్లు, ఇతర పత్రాలు సదరు సంస్థ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘనకు పాల్పడిందని నిరూపించలేకపోయాయని కోర్టు అభిప్రాయపడింది. గతంలోనే ఒక సింగిల్ జడ్జి ఆమె పిటిషన్‌ను కొట్టివేయగా, దానిని సవాలు చేస్తూ తమన్నా అప్పీల్‌కు వెళ్లారు. తాజాగా జస్టిస్ పి. వేల్మురుగన్, జస్టిస్ కె. గోవిందరాజన్ తిలకవతిలతో కూడిన ధర్మాసనం పాత తీర్పునే సమర్థిస్తూ ఆమె అప్పీల్‌ను పూర్తిగా కొట్టివేసింది. ఈ తీర్పుతో నష్టపరిహారం రాకపోగా, ఇన్నేళ్లుగా సాగిన పోరాటం ఆమెకు నిరాశనే మిగిల్చింది. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341